RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 237 గురువారం, సెప్టెంబర్ 10, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

## కేసీఆర్ కుటుంబాన్ని సామాజిక

# బహిష్కరణ చేయాలి

### : సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 9 :కేసీఆర్ కుటుంబాన్ని సామాజిక బహిష్కరణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎర్రవల్లిలో శుద్ధి పేరుతో కేసీఆర్ దళితులను అవమానించారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎదుట తొలి రోజు చోటు చేసుకున్న ఘటనపై ప్రత్యేక విచారణకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. విచారణ అధికారిగా విజయ్ కుమార్ ను నియమి స్తున్నట్లు వెల్లడించారు. దీని వెనక ఉన్న బాధ్యులను గుర్తించి కోర్టు ముందు నిలబెడతామని స్పష్టం చేశారు.

"కాంగ్రెస్ పార్టీ అంటే దేశంలో కోట్లాది ప్రజలకు ఒక నమ్మకం, ఒక భరోసా.. కాంగ్రెస్ ఏం చేసిందని అడిగేవారు.. పాకిస్థాన్, బంగ్లాదేశ్ లను ఒకసారి పరిశీలించాలి. కాంగ్రెస్ దూరదృష్టితో ఏ రకంగా ఈ దేశం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుందో అర్థమవుతుంది. ఎస్సీ, ఎస్టీలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో రిజర్వేషన్లను కల్పించింది కాంగ్రెస్ పార్టీ. ఇది కాంగ్రెస్ పార్టీ విధానం.. కర్ణాటకలో ఒక చిన్న గ్రామంలో పుట్టి.. రజాకార్ల దాడులలో తండ్రిని కోల్పోయి కార్మిక నాయకుడిగా రాణించి.. జాతీయ స్థాయికి ఎదిగిన నేత మల్లికార్జున ఖర్గే.. 60 ఏళ్లుగా ఒకరోజు కూడా విరామం లేకుండా ఆయన ప్రజలకోసం పనిచేస్తున్నారు" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు."ఉత్తరాఖండ్ లో ఒక మైదానంలో జరిగిన సభలో మల్లికార్జున ఖర్గే పాల్గొంటే.. ఆగస్టు 10 న బీజేపీ అనుబంధ సంస్థ ఆ మైదానంలో శుద్ధీకరణ కార్యక్రమం చేపట్టడం హేయమైన చర్య.. దీన్ని ఈ సభ ముక్తకంఠంతో ఖండిస్తోంది. ఈ ఘటనపై ఖర్గే రాజ్యసభలో భావోద్వేగంతో ప్రధానిని అడిగి కడిగి తీసుకోవాలని కోరారు.

## ఫాంహౌస్‌లో కుట్రపై

# సమగ్ర విచారణ

### : సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 9 : బీఆర్ఎస్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫాంహౌస్‌లో కుట్రకు ప్రణాళికలు రూపొందించారని ఆరోపించారు. సభను అడ్డుకోవాలని బీఆర్ఎస్ సభ్యులు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. ఈరోజు (బుధవారం) అసెంబ్లీలో ముఖ్యమంత్రి పలు అంశాలపై మాట్లాడారు. మూడు రోజుల ఘటనలకు ఫాంహౌస్ సాక్షిగా కుట్ర జరిగిందని ఆరోపించారు. అసెంబ్లీ ఘనటలపై విచారణకు ఆదేశించామని అన్నారు. దళితులను ఉద్దేశపూర్వకంగా అవమానించడం.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం.. విద్వేషాలు, అల్లర్లు రెచ్చగొట్టడం నేరమని హెచ్చరించారు. దళితులపై అణచివేత, దురాగతాలకు పాల్పడిన వారిని.. చట్టపరంగా శిక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కుట్ర చేసిన వారితో పాటు అమలు చేసిన వారిని.. కోర్టులో నిలబెట్టి శిక్షించాలని నిర్ణయించామని అన్నారు.ఈ ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టాలని నిర్ణయించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. విచారణ అధికారిగా ఐపీఎస్ విజయ్‌కుమార్‌ను నియమించామని వెల్లడించారు.

## సబితపై పోలీసుల దాడి వీడియోలను

# గవర్నర్‌కు చూపించాం

### : కేటీఆర్




హైదరాబాద్, సెప్టెంబర్ 9: తెలంగాణలో పరిస్థితులను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు వివరించినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈరోజు(బుధవారం) గవర్నర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు, కేసీఆర్ ఇంటి వద్ద కాంగ్రెస్ చావు డబ్బు, తదితర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీకి వెళ్తుంటే నడిరోడ్డుపై అడ్డుకున్నారని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని విమర్శించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై పోలీసుల దాడి వీడియోలను గవర్నర్‌కు చూపించామన్నారు.ఎమ్మెల్యే సునీత చీరను లాగి దుశ్శాసనపర్వం ఎలా సృష్టించారో చెప్పామని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీ తరహాలోనే బ్లాక్ టీషర్ట్ వేసుకున్నామని చెప్పారు. స్పీకర్ అంటే తమకు గౌరవం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలకే కాదు.. ప్రజాప్రతినిధులకూ అవమానాలే అని అన్నారు. ముఖ్యమంత్రి ప్రేరేపించడం వల్లే మాజీ సీఎం కేసీఆర్ ఇంటి వద్దకు కాంగ్రెస్ శ్రేణులు వేల సంఖ్యలో మోహరించి చావు డబ్బు కొట్టారని గవర్నర్‌కు వివరించినట్లు తెలిపారు.

## తెలంగాణలో బీజేపీ గెలుపును

# ఎవ్వరూ ఆపలేరు

### : బండి సంజయ్



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 9: తెలంగాణలో బీజేపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈరోజు(బుధవారం) భద్రాచలంలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి.. బీజేపీ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల తరువాత బీజేపీ అధిష్ఠానం టార్గెట్ తెలంగాణ అని తెలిపారు. కేసీఆర్ పాలనలో ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి బీజేపీ కార్యకర్త పై అక్రమ కేసులు పెట్టి వేధించారని మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మంత్రి ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇచ్చే ఇళ్లు, సన్న బియ్యాన్ని కాంగ్రెస్ గొప్పగా చెప్పుకుంటోందని బండి సంజయ్ విమర్శించారు. కేసీఆర్ మెడలు వంచింది బీజేపీ పార్టీ అని అన్నారు. రజాకార్ల పాలన కంటే ఘోరమైన కేసీఆర్ పాలనలో బీజేపీ కార్యకర్తలు కొట్లాడారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశాన్ని ఏలిన కాంగ్రెస్ నాలుగు రాష్ట్రాలకే పరిమితమైందని వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని.. కార్యకర్తలు పోలీసు కేసులకు భయపడొద్దని అన్నారు. 'నాపై 109 కేసులున్నా వెనుకడుగు వేసేది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఇక యుద్ధం చేయాలి. గడప గడపకు బీజేపీ కార్యకర్తలు వెళ్లాలి' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరు సభ్య

# సమాజానికి అవమానకరం

### : భట్టి విక్రమార్క



హైదరాబాద్, సెప్టెంబర్ 9: కేసీఆర్ ఫాంహౌస్ వద్ద 'శుద్ధి' అంశం తెలంగాణ అసెంబ్లీలో తీవ్ర రచ్చకు దారి తీసింది. బీఆ ర్ఎస్ తీరుపై మంత్రులు మండిపడ్డారు. స్పీకర్‌ను అవమానించడం, నిరసన ప్రాంతాన్ని శుద్ధి చేయడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సభాపతిని అందరూ గౌరవిం చాలని అన్నారు. పదేళ్లు మంత్రులుగా చేసిన వారు స్పీకర్‌ను అగౌరపరిచేలా వ్యవహరించడం సరికాదని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరు సభ్య సమాజానికి అవమా నకరమని.. వారు చేసిన అవమానాలు ఇక చాలని ఉపముఖ్య మంత్రి అన్నారు. కా భరించే ఓపిక సమాజానికి లేదని తెలి పారు. దళితులు తిరిగారని రోడ్ల పై పసుపు నీళ్లు చల్లుతారా అంటూ ఫైర్ అయ్యారు. 'మనం ఏ సమాజంలో ఉన్నాం.. మీ ఛాలెంజ్‌లకు, బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరు. బీఆర్ఎస్ సభ్యులు ఎవరిని బెదిరిస్తున్నారు. ఎంత కాలం దాడులు చేస్తారు. ఇది ఆత్మగౌరవ సమస్య. ఇంకా అవమానాలు భరించడానికి మేము సిద్ధంగా లేము. ఈ ప్రభుత్వం స్పీకర్‌కు అండగా నిలబడుతుంది' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.'మీకు ఏం కావాలో లిఖిత పూర్వకంగా ఇవ్వండి. కేసీఆర్ బాగుం డాలని కోరుకుంటున్నాం. వందేళ్లకు పైగా జీవిం చాలి.. సమాజానికి తన సేవలు అందించాలని కోరుకుం టున్నాం. కాంగ్రెస్ పార్టీ ఎవరి చావు కోరుకోదు. దళితులు నడిచిన చోట బీఆర్ఎస్ నేతలు శుద్ధి చేశారు. మనం ఏ యుగంలో బతుకుతున్నాం. దళితులు నడిస్తే శుద్ధి చేస్తారా? ఈరోజు సహకరించాలి.

## సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేలతో

# ఇలా ప్రవర్తిస్తారా

### : బీఆర్ఎస్‌పై సీతక్క ఫైర్



హైదరాబాద్, సెప్టెంబర్ 9: బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క విరుచుకుపడ్డారు. సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దుర్మార్గంగా వ్యవహరించారని వ్యాఖ్యానించారు. ఈ రోజు(బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యేల పట్ల బీఆర్ఎస్ సభ్యులు అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. దీనికి సంబంధించిన విజువల్స్‌ను మంత్రి విడుదల చేశారు.బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మిని వెనుక నుంచి ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సుధీర్ రెడ్డి తోసేశారని మంత్రి తెలిపారు. గంగుల కమలాకర్.. మహిళా ఎమ్మెల్యేలను వెనుక నుంచి నెట్టుకుంటూ ముందుకు వచ్చారన్నారు. పక్కపక్కన నిలుచున్న ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలను తాకుకుంటూ సుధీర్ రెడ్డి మధ్యలోకి వచ్చారన్నారు. ఇద్దరు మహిళా సభ్యుల మధ్యకు చొరబడాల్సిన అవసరం ఏంటి అని ప్రశ్నించారు. మహిళా నేతలను అతుక్కుని ఎందుకు నిలబడ్డారని నిలదీశారు.

## తెలంగాణ గవర్నర్ దృష్టికి అన్ని విషయాలు.. !!



హైదరాబాద్, సెప్టెంబర్ 9 :శాసనసభ సమావేశాల నేపథ్యంలో తెలం గాణలో రాజకీయాలు ఒక్కసారిగా వేడె క్కా యి. సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య చెలరేగిన వివాదం రోడ్డుకెక్కింది. అసెంబ్లీ ప్రస్తుత సమావేశాల నుంచి తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ ప్రతినిధి బృందం లోక్ భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసింది. ఈ రెండు రోజులుగా చోటుచేసుకుంటూ వస్తోన్న పరిణామాలను ఆయన దృష్టికి తీసుకెళ్లింది.సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్యేలతో కలిసి గవర్నర్‌ను కలిసిన కేటీఆర్.. సభలో తమకు జరిగిన అన్యాయాన్ని, ప్రజాస్వామ్య విలువల ఉల్లంఘనను వివరించారు. ప్రజలకు సంబంధించిన కీలక సమస్యలు, హామీలపై తాము ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే ఈ కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించిన తమ ప్రజాప్రతినిధులపై సస్పెన్షన్ వేటు వేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని మండిపడ్డారు.శాసనసభ, బయట చోటు చేసుకున్న అవాంఛనీయ పరిణామాలపై గవర్నర్‌కు తాము పూర్తి ఆధారాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించినట్లు కేటీఆర్ వెల్లడించారు. మైకులు కట్ చేసి, తమ గొంతు నొక్కే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన గవర్నర్.. వెంటనే డీజీపీతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని పిలిపించి మాట్లాడతానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. గవర్నర్ హామీతో తమకు తప్పకుండా న్యాయం జరుగుతుందని చేశారు.

## కలెక్టర్ల సదస్సు.. 19 అంశాలపై

# సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్



అమరావతి, సెప్టెంబర్ 9 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రేపు (గురువారం) 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు జరుగనుంది. జిల్లా కలెక్టర్లతో రెండు రోజుల పాటు ఈ సమావేశం నిర్వహించనున్నారు. రేపు (గురువారం), ఎల్లుండి (శుక్రవారం) రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేస్తారు.జీఎస్డీపీ, సూపర్ సిక్స్, తాగునీరు, గృహనిర్మాణం, జలధార, జిల్లాల బెస్ట్ ప్రాక్టీసెస్‌పై మొదటిరోజు ముఖ్యమంత్రి చర్చించనున్నారు. రెండోరోజు ఈ- గవర్నెన్స్, ఫైళ్ల పరిష్కారం, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, కేంద్ర నిధుల వినియోగంతో పాటు పలు అంశాలపై సీఎం సమీక్షించనున్నారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్లతో పాటు మంత్రులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, విభాగాధిపతులు పాల్గొననున్నారు.7వ కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యల నివేదికతోనే మొదటి రోజు సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆర్థిక వృద్ధి, సంక్షేమం, మానవాభివృద్ధి, సాంకేతికత, పెట్టుబడులు, శాంతిభద్రతలు లాంటి కీలక విభాగాల వారీగా ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. అలాగే ప్రభుత్వ సేవలు, వివిధ పథకాల అమలు వంటి వాటిపై క్షేత్రస్థాయి పరిస్థితులపై కలెక్టర్లకు సీఎం మార్గనిర్దేశం చేస్తారు.మొదటి రోజున జీఎస్డీపీ, స్వర్ణాంధ్ర విజన్‌కు జిల్లాస్థాయి రోడ్‌మ్యాప్‌లపై సీఎం చంద్రబాబు సమీక్షిస్తారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలు, తాగునీరు, గృహనిర్మాణం, ఆరోగ్యం, విద్యారంగంలో పురోగతి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, జలధార, జిల్లాల బెస్ట్ ప్రాక్టీసెస్ సదస్సులో పలువురు కలెక్టర్లు ప్రదర్శిస్తారు. రెండో రోజు సదస్సులో ఈ- గవర్నెన్స్, ఫైళ్ల పరిష్కారం, ఆర్టీజీఎస్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, జిల్లాల వారీగా ర్యాంకింగ్స్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, నైపుణ్యాభివృద్ధి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం, శాంతిభద్రతలపై సమీక్షించి అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు.

# ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు చేయాలి

- కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన - సర్పంచులు
- సర్పంచ్‌లకే పూర్తి చెక్ పవర్ ఇవ్వలి...

బోయిని రాములు

- జాయింట్ చెక్ పవర్‌తో గ్రామాభివృద్ధికి

ఆటంకాలు - మందిపాల్ వెంకట్

**వికారాబాద్, సెప్టెంబర్ 10 ( తెలంగాణ డైలి న్యూస్** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సజావు నిర్వహణ, గ్రామాల సర్వముఖ అభివృద్ధి స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాల పరిరక్షణే లక్ష్యంగా తెలంగాణ పంచాయ తీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాల్లో నెలకొన్న ఆర్థిక ఇబ్బందులు, పాలనాపరమైన అడ్డంకులు, జాయింట్ చెక్ పవర్ వల్ల ఎదురవుతున్న తీవ్ర దుష్పరిణామాలపై సర్పంచ్‌లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన సర్పంచ్‌లకు మాత్రమే సంపూర్ణమైన చెక్ పవర్ కల్పించాలని, ఉప సర్పంచ్‌లకు అప్పగించిన సంయుక్త చెక్ అధికారాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్, వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు, పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మాణిక్యం తదితరులు మీడియా సమావేశంలో అధికారుల ఎదుట తమ గళాన్ని గట్టిగా వినిపించారు.

**సర్పంచ్‌ల జాయింట్ చెక్ పవర్ రద్దు చేయాలి.. - మందిపాల్ వెంకట్**

గ్రామ పంచాయతీల వ్యవస్థ అనేది మన దేశంలో, ముఖ్యంగా మన తెలంగాణ రాష్ట్రంలో అత్యంత కీలకమైన పునాది లాంటిది. కానీ, గత ప్రభుత్వాలు తీసుకువచ్చిన కొన్ని తప్పుడు నిబంధనలు అసంబద్ధమైన చట్టాల వల్ల ఈ వ్యవస్థ ఇప్పుడు నిర్వీర్యమయ్యే పరిస్థితికి చేరుకుందని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మందిపాల్ వెంకట్, ఈ సందర్భంగా మందిపల్ వెంకట్ మాట్లాడుతూ.. 2018 సంవత్సరంలో తీసుకువచ్చిన తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం గ్రామ పంచాయతీల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసింది. గతంలో గ్రామాలకు నేరుగా అందుతున్న స్టాంప్ డ్యూటీ, మైనింగ్ సీనరేజ్ ఫీజుల వంటి ముఖ్యమైన నిధులను ఏకపక్షంగా తొలగించడం వల్ల నేడు ఏ ఒక్క గ్రామ



పంచాయతీ కూడా సజావుగా నడవలేని దుస్థితి ఏర్పడింది. ఒకవైపు నిధులు లేక సర్పంచ్‌లు అల్లాడిపోతుంటే, మరోవైపు ఉన్న అరకొర నిధులను కూడా సకాలంలో ఖర్చు చేసుకోనీకుండా ఈ జాయింట్ చెక్ పవర్ నిబంధన కాళ్లకు బేడీలు వేసింది.

ప్రజలు ఎంతో నమ్మకంతో తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు సర్పంచ్‌ను ఎన్నుకుంటారు. కానీ పాలనా బాధ్యతలు మాత్రం సర్పంచ్‌ది, సంతకం పెట్టే అధికారం మరొకరిది అన్నట్లుగా ఈ జాయింట్ చెక్ పవర్ విధానం తయారైంది. దీనివల్ల ప్రతి చిన్న అభివృద్ధి పనులకు, ప్రతీ రూపాయి ఖర్చు చేయడానికి ఉప సర్పంచ్ చుట్టూ తిరగాల్సిన దుస్థితి సర్పంచ్‌లకు వచ్చింది. ఇది కేవలం సర్పంచ్‌ల వ్యక్తిగత గౌరవానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు, ప్రత్యక్షంగా గ్రామ ప్రజల ఆశలను, ఆకాంక్షలను కాలరాసే చర్య. పంచాయతీరాజ్ ఛాంబర్ తరపున మేము ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేసున్నాం. వెంటనే ఈ అనాలోచిత జాయింట్ చెక్ పవర్ విధానాన్ని రద్దు చేయాలి. గ్రామ ప్రగతి పరుగులు పెట్టాలంటే, ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన సర్పంచ్‌కు మాత్రమే పూర్తి స్థాయి చెక్ పవర్ కట్టబెట్టాలని మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించిన మందిపాల్ వెంకట్,

**గ్రామంలో ఎం చేయలేకపోతున్నాం.. - బోయిని రాములు**

వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతీ గ్రామ పంచాయతీలోనూ నేడు సర్పంచ్‌లు నరక యాతన అనుభవిస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు, ఈ సందర్భంగా బోయిని రాములు మాట్లాడుతూ.. సర్పంచులుగా ఎన్నుకోబడిన నాటినుండి నేటి వరకు సర్పంచుల చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి, ఉన్న నిధులను వాడుకోవడానికి ఇతరుల అనుమతి తీసుకోవాల్సిన దుర్భర పరిస్థితులు మాకు ఎదురవుతున్నాయి. ప్రత్యేకించి మహిళా సర్పంచ్‌లు రిజర్వేషన్ల ద్వారా ఎన్నికై రాజకీయంగా కొత్తగా వచ్చిన సర్పంచ్‌లు ఈ జాయింట్ చెక్ పవర్ వల్ల తీవ్ర అణచివేతకు గురవుతున్నారు. ఉప సర్పంచ్‌లకు ఇచ్చిన చెక్ పవర్‌ను అడ్డం పెట్టుకుని కొందరు రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టడం, సంతకం పెట్టడానికి రైతుల ముక్కు పిండి డబ్బులు డిమాండ్ చేయడం లాంటి ఘటనలు కూడా మా దృష్టికి వస్తున్నాయి.

?ప్రజలు ప్రత్యక్షంగా ఓట్లు వేసి గెలిపించిన సర్పంచ్‌కు బాధ్యత ఉంటుందా లేక ప్రజల చేత ఎన్నుకోబడని ఉప సర్పంచ్‌కు సర్వాధికారాలు ఉంటాయా అని మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాము. సర్పంచ్ అంటే గ్రామ ప్రథమ పౌరుడు, గ్రామానికి సర్వస్వం. అలాంటి పదవికి తగిన అధికారాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో సర్పంచ్‌ల మాటకు విలువ లేకుండా పోతోంది. అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగిపోయిన సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి రావడం చాలా బాధాకరం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ద్వారా మా ఆవేదనను ప్రభుత్వానికి చేరవేస్తున్నా ము. తక్షణమే ఈ జాయింట్ చెక్ పవర్‌ను రద్దు చేయాలని, గతంలో మాదిరిగా సర్పంచ్ ఒక్కరికే చెక్ పవర్ ఇచ్చేలా చట్ట సవరణ చేయాలని మా జిల్లా సర్పంచుల సంఘం తరపున స్పష్టం చేస్తున్నాము. మా న్యాయమైన డిమాండ్ నెరవేరే వరకు సర్పంచ్‌లంతా కలిసికట్టుగా పోరాటం చేస్తామని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు తెలిపారు,

**జాయింట్ చెక్ పవర్ వల్ల పనులు చేయలేక పోతున్నాం - మాణిక్యం**

పరిగి మండల పరిధిలోని ప్రతీ గ్రామంలోనూ నేడు ఇదే రకమైన దుస్థితి కొనసాగుతోంది. గ్రామాలలో ఏదైనా చిన్న అత్యవసర పని పడినా, తాగునీటి మోటార్లు కాలిపోయినా, డ్రైనేజీ సమస్య తలెత్తినా వెంటనే స్పందించి డబ్బులు డ్రా చేసి పనులు చేయించాల్సిన బాధ్యత సర్పంచ్‌పై ఉంటుంది. కానీ, జాయింట్ చెక్ పవర్ నిబంధన కారణంగా ఆ చిన్న పని కోసం కూడా ఉప సర్పంచ్ సంతకం కోసం రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మాణిక్యం. అన్నారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ.. కొన్ని గ్రామాల్లో ఉప సర్పంచ్‌లు సర్పంచ్‌లతో కురుస్తున్న రాజకీయ విభేదాల కారణంగా కావాలనే సంతకాలు పెట్టకుండా అడ్డుపడుతున్నారు. దీనివల్ల గ్రామాభివృద్ధి పూర్తిగా కుంటుపడపోతోంది, ప్రజల ఆగ్రహం మాత్రం సర్పంచ్‌లపై పడుతోంది. ఇది ఎంతమాత్రం సహించరాని విషయమని మాణిక్యం అన్నారు.

?గ్రామ ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సింది సర్పంచ్ మాత్రమే కానీ, మధ్యలో ఈ జాయింట్ చెక్ పవర్ తెచ్చి పెట్టి అనవసనమైన రాజకీయ తలనొప్పులను సృష్టించారు. ప్రత్యేకించి మహిళా సర్పంచ్‌లు తమ భర్తల ద్వారా లేక సొంతంగా పరిపాలన చేద్దామని ముందుకు వస్తే, ఈ చెక్ పవర్ అడ్డుపెట్టి వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. పరిగి మండలంలో చాలా గ్రామాల్లో పనులు పూర్తయినా కూడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. దీనివల్ల కాంట్రాక్టర్లు మా ఇళ్లకు వచ్చి నిలదీస్తున్నారు. సర్పంచ్ పదవికి ఉన్న గౌరవాన్ని, అధికారాలను పూర్తిగా నీరుకార్చే విధంగా ఉన్న ఈ విధానాన్ని ప్రభుత్వం తక్షణమే ఎత్తివేయాలి. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలంటే, ఎన్నికైన సర్పంచ్‌కు మాత్రమే పూర్తి చెక్ పవర్ కల్పించలన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలోని ఆయా మండలాల సర్పంచ్ల సంఘం అధ్య క్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు



**పరిగి, సెప్టెంబర్ 10 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహణ. ప్రజాకవి, తెలంగాణ ఉద్యమకారుడు, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు రామ కృష్ణ రెడ్డి వెంకట్రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ, కాళోజీ జీవితమంతా ప్రజల కోసం, తెలంగాణ భాష సంస్కృతి పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆయన రాసిన ప్రతి అక్షరం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని, మన భాషను యాసను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. సెప్టెంబర్ తొమ్మిదవ తేదీని ప్రతి ఏటా తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ ఎంతో గర్వకారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హన్మంతు పాల్గొన్నారు. కౌన్సిలర్లు అయూబ్, ఆరిఫ్ పటేల్ ఈ వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించారు. కో-ఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, అక్బర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచు కున్నారు. ప్యాక్స్ వైస్ చైర్మన్ రాజపుల్లా రెడ్డి కూడా ఈ వేడుకలకు హాజరై కాళోజీకి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పలు వురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ సాహిత్య సాంస్కృతిక వైభవాన్ని భావి తరాలకు అందించాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# మహా ధర్నాకు ఉద్యోగులంతా తరలిరావాలి



- డిప్యూటీ తహశీల్దార్, ట్రెసా అధ్యక్షులు విజయేందర్

**వికారాబాద్, సెప్టెంబర్ 10 ( తెలంగాణ డైలి న్యూస్ )** వికారాబాద్ జిల్లాలో మహా ధర్నాలో భాగంగా యాదృచ్ఛిక సెలవు కోసం జిల్లా అధికార యంత్రాంగానికి 'ట్రెసా' వికారాబాద్ జిల్లా శాఖ తరపున కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ విజ్ఞప్తిపై జిల్లా ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ట్రెసా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు విజయేందర్ మాట్లాడుతూ, మండల విభాగ స్థాయి రెవెన్యూ ఉద్యోగులందరూ తమ తహశీల్దార్లకు సెలవు దరఖాస్తులను సమర్పించి అనుమతి పొందాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా తరపున రేపటి ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉద్యోగుల ఐక్యతను చాటాలని కోరారు. తహశీల్దార్లు అందరూ తమ సిబ్బందికి ఈ విషయాన్ని తెలిపి, వారందరినీ ధర్నాలో భాగస్వాములను చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు దీపక్, నైమత్ అలీ, రవీందర్, యూనుస్, కార్యవర్గ సభ్యులు సురేష్, శ్రీవాణి, ప్రవీణ్, రమేష్, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- రూ. 26 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం



**వికారాబాద్, సెప్టెంబర్ 10 ( తెలంగాణ డైలి న్యూస్ )** : గత కొన్ని రోజులుగా వరుస గృహ చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను జిల్లా పోలీసులు విజయవంతంగా పట్టుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో, ముఖ్యంగా వికారాబాద్ టౌన్, తాండూర్, పరిగి తదితర ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి సుమారు 35 తులాల బంగారు, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ సుమారు రూ. 26 లక్షల వరకు ఉంటుందని అడిషనల్ ఎస్పీ తెలిపారు. నిందితులు పగటిపూట రెక్కీ నిర్వహించి, తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, రాత్రి వేళల్లో తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడేవారని పోలీసుల విచారణలో తేలింది.

?ఈ కేసును స్వల్ప వ్యవధిలోనే ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసి సొత్తును రికవరీ చేసిన సీసీఎస్ (క్రైమ్ ఇన్వెస్టిగేషన్) మరియు స్థానిక పోలీస్ అధికారులను, సిబ్బందిని అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా ప్రత్యేకంగా అభినందించారు. ?ఈ సందర్భంగా ప్రజలకు తగిన సూచనలు చేస్తూ.. ఎవరైనా ఊళ్లకు వెళ్లే సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, ఇళ్లకు నాణ్యమైన సీసీ కెమెరాలు, సెక్యూరిటీ లాక్స్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్

- అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు
- కుల్కచర్ల ఎస్ ఐ రమేష్ కుమార్







**కుల్కచర్ల, సెప్టెంబర్ 10 ( తెలంగాణ డైలి న్యూస్ )** వికారాబాద్ జిల్లా, కుల్కచర్ల మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఇందులో భాగంగా పోలీసులు చేపట్టిన తనిఖీల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన ముసలి కార్తిక్, టి ఎస్ 31ఎచ్ 6671, అదే గ్రామానికి చెందిన ముసలి మహేష్, టిఎస్ 34డి 4987 గల ట్రాక్టర్లలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఈ రెండు ట్రాక్టర్లపై చట్టపరమైన కేసులు నమోదు చేశారు. మండలంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ఎస్సై రమేష్ కుమార్ మాట్లాడు తూ.. మండలంలో ఎవరైనా సరే అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. అలాగే ఇసుక రవాణా లేదా నిల్వలకు పాల్పడితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను, వనరులను నాశనం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన స్పష్టం చేశారు. గ్రామాలలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే ప్రజలు వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.

సమాచారం అందించిన వారి వివ రాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై రమేష్ కుమార్ భరోసా ఇచ్చారు. ప్రజ లు బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసులకు సహక రించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మండలంలో ఇలాంటి అసాధారణ కార్యకలాపాలు అరిక ట్టేందుకు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు.

# ఉద్యోగుల చలో హైదరాబాద్‌కు అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికం మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ :** ఈ నెల 10వ తేదీన ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి పర్మిషన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామిక చర్య అని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులను భయపెట్టి గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తే అది ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని పేర్కొన్నారు. లక్షలాది మంది ఉద్యోగుల సమస్యలను మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో పెట్టి, ఇప్పుడు మరో రెండు సంవత్సరాల పాటు ఏమీ అడగొద్దని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉద్యోగుల చలో హైదరాబాద్‌కు ఇప్పటి వరకు అనుమతి ఇవ్వకపోవడం దారుణ మన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి సైతం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సభ ఉద్యోగులను మోసం అన్నారు

తెలంగాణ దైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక
గురువారం, సెప్టెంబర్ 10, 2026


# షాద్‌నగర్ ఎమ్మెల్యేవి నీచపు వ్యాఖ్యలు

**కెసిఆర్ లేకుంటే నువ్వు ఎమ్మెల్యే అయ్యే వాడివా..**

**కేసీఆర్ మరణాన్నికాంక్షించిన వీర్లపల్లి శంకర్ క్షమాపణ చెప్పాలి.**

**దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట..**

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి**



పరిగి, సెప్టెంబర్ 10 ( తెలంగాణ దైలి న్యూస్ ) : మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై వీర్లపల్లి శంకర్ నీచపు వ్యాఖ్యలు, ?తెలంగాణను సాధించిన మహనీయు డు, మాజీ సీఎం కేసీఆర్ ప్రాణాలు పోవాలని చూడటం దుర్మార్గం. శాసనసభ్యుడి హోదాలో ఉండి హుతనామం లేని మాటలు మాట్లాడిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నాయకుడు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని పరిగి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకారుడిగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడు, దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పై షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలు అత్యంత నీచంగా దుర్మార్గంగా ఉన్నాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఒక నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యుడు అయి ఉండి, రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఒక సీనియర్ నాయకుడు మరణించాలని కోరుకోవడం, ఆయనపై కక్షసాధింపు ధోరణితో మాట్లాడడం ఎమ్మెల్యే పదవికే మచ్చ అని ప్రవీణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ప్రజల గుండెల్లో దేవుడిగా కొలవబడుతున్న కేసీఆర్ ని విమర్శించే స్థాయి, అర్హత వీర్లపల్లి శంకర్‌కు లేవని ఆయన స్పష్టం చేశారు."తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన కేసీఆర్ గారిని రాజకీయ లబ్ధి కోసం శంకర్ కించపరచాలని చూడటం ఆయన మానసిక దిగజారుడుతనానికి నిదర్శనమని ప్రవీణ్ కుమార్ రెడ్డి మండి పడ్డారు.కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. శాసనసభ నిబంధనలకు విరుద్ధంగా, ఒక మాజీ ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా దూషిస్తూ ప్రాణాలను హాని తలపెట్టేలా మాట్లాడిన ఎమ్మెల్యేపై ప్రభుత్వం చట్టపరమైన సంస్థలు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి మతిలేని మాటలు మాట్లాడితే తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ కేడర్ ఊరుకోదని, ప్రజాక్షేత్రంలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అస్సలు కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు, వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే అయ్యేవాడు కాదు" అని స్పష్టం చేశారు. ఒక ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి మరణాన్ని కాంక్షిస్తూ మాట్లాడటం అత్యంత క్రూరమైన చర్య అని, ఇది ఉద్యమకారులందరినీ అవమానించడమేనని ఆయన మండిపడ్డారు వెంటనే వీర్లపల్లి శంకర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## నవాబుపేటలో శాంతి కమిటీ సమావేశం



● నిర్వాహకులకు పలు సూచనలు చేసిన ఎస్ఐ

నవాబుపేట, సెప్టెంబర్ 10 ( తెలంగాణ దైలి న్యూస్ ) : రాబోయే గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అందరూ కలిసికట్టుగా నిర్వహించుకోవాలని నవాబుపేట పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పోలీసు అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, మైనారిటీ వర్గాల పెద్దలు మరియు వివిధ వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అందరూ పాటించాల్సిన ముఖ్యాంశాలను అధికారులు వివరించారు. మండలాలు ఏర్పా టు చేసే ముందుగా పోలీస్ మరియు సంబంధిత శాఖల నుంచి విధిగా అనుమతులు తీసుకోవాలని, మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని, విద్యుత్ అలాగే అగ్నిమాపక భద్రతా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఉత్సవాల్లో డీజేల వినియోగాన్ని పూర్తిగా నిషిద్ధం చేశామని, నిబంధనలు అతిక్రమించి డీజేలు వాడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఊరేగింపు సాగే మార్గాల్లో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలకు తగినట్లుగా నడుచుకోవాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో మత సామరస్యాన్ని కాపాడుకోవాలని, సోషల్ మీడియాలో ఎవరూ కూడా ఎలాంటి వివాదాస్పద పోస్టులు, పుకార్లు లేదా రెచ్చగొట్టే సందేశాలను ప్రచారం చేయవద్దని స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా యువకులు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా మండపాల నిర్వాహకులే ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించారు. విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని కూడా పోలీసుల సూచనల మేరకు అత్యంత శాంతియుతంగా, క్రమశిక్షణతో ముగించాలని కోరారు. ?గణేష్ ఉత్సవాలు భక్తి, భద్రత, సోదరభావంతో జరుపుకోవాలి. నవాబుపేటలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో శాంతి, సామరస్యాన్ని కాపాడాలి" అని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. ?సమావేశంలో పాల్గొన్న గణేష్ మండపాల నిర్వాహకులు వివిధ వర్గాల ప్రతినిధులు మాట్లాడుతూ, పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు తాము పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు

# కల్తీ కల్లుపై ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం

- రెచ్చిపోతున్న కల్తీ కల్లు మాఫియా
- ఎక్సైజ్ శాఖ తీరుపై తీవ్ర విమర్శలు
- నిర్లక్ష్యం వీడకపోతే ఆందోళన తప్పదు
- పరిగి 15వ వార్డు కౌన్సిలర్ మీదిగడ్డ శ్రీనివాస్



పరిగి, సెప్టెంబర్ 10 ( తెలంగాణ దైలి న్యూస్ ) : ప్రశాంతంగా ఉండే నివాసిత కాలనీలలోనూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుస్తున్న కల్తీ కల్లు విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని పరిగి మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ మీదిగడ్డ శ్రీనివాస్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పట్టణంలోని తమ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా, ప్రజల ఆరోగ్యాల తో చెలగాటమాడుతూ సాగుతున్న కల్తీ కల్లు దందాను అరికట్టాలని కోరినా అధికారుల్లో స్పందన కరవైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీదిగడ్డ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎక్సైజ్ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు శాంతియుత వాతావ రణంలో జీవిస్తుంటే, కొందరు కేవలం లాభాపేక్షతో ఇళ్ల మధ్యలోనే కల్లు దుకాణాలు ఏర్పాటు చేసి కల్తీ కల్లు విక్రయాలను జోరుగా సాగిస్తున్నారు. దీనివల్ల యువత పెడదారి పట్టడంతో పాటు శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ అసాంఘిక కార్యకలాపాలపై స్థానికులతో కలిసి ఎక్సైజ్ శాఖ అధికారులకు అనేకసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాం. కానీ, ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కల్తీ కల్లు మాఫియా వద్ద నుండి ప్రతి నెలా మామూళ్లు వసూలు చేయడమే పనిగా పెట్టుకున్న అధికారులు, మా ఫిర్యాదులను బుట్టదాఖలు చేస్తున్నారు. బాధ్యత గల ప్రజాప్రతినిధిగా, స్థానికుల రక్షణ కోసం ప్రశ్నిస్తే మాపైనే దురుసుగా ప్రవర్తిస్తున్నారు. కల్తీ కల్లు విక్రయదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులే, వారిని వెనకేసుకొస్తూ అక్రమ వ్యాపారాలను ప్రోత్సహించడం సిగ్గుచేటు.

**జిల్లా సంబంధిత అధికారులు మౌనం వీడాలి..**

ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులే పట్టించుకోకపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా జిల్లా అధికారులు సైతం ఎలాంటి స్పందన లేకుండా మౌనంగా ఉండటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం విఫలమవుతోందని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని సూచించారు. సమస్య తీవ్రతను అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని వాపోయారు. ఇకనైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఒకవేళ ఇప్పటికీ అధికారులు స్పందించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. లేనిపక్షంలో కాలనీ ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ప్రజా ఉద్యమం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించేందుకు కూడా వెనుకాడబోమని

# దోమ మండలంలో విషాదం

## కరెంట్ షాక్ తో ఆవు మృతి



దోమ, సెప్టెంబర్ 10 ( తెలంగాణ దైలి న్యూస్ ) : మండల పరిధిలోని పలుగు తండా గ్రామపంచాయతీ కుమ్మరి కుంట తండాలో బుధవారం జరిగిన ప్రమాదంలో ఓ పాడి ఆవు విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. బాధిత రైతు కేతవత్ తుల్చా నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం తన ఆవు కనిపించక పోవడంతో యజమాని చుట్టు పక్కల వెతికారు. ఈ క్రమంలో గ్రామ సమీ పంలోని ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లి చూడగా, అప్పటికే ఆవు విద్యుత్ షాక్‌కు గురై విగత జీవిగా పడి ఉంది. కుటుంబానికి ప్రధాన ఆధాంంగా ఉన్న పాడి ఆవు ఇలా అకస్మా త్తుగా మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ. 50,000 ఉంటుందని వాపోయారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడు తుల్చా నాయక్ విజ్ఞప్తి చేశారు

# మహేశ్వరం డిపోను సందర్శించిన తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నాయకులు



మహేశ్వరం, సెప్టెంబర్ 10 ( తెలంగాణ దైలి న్యూస్ ) : మహేశ్వరం డిపోను తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోలి రవీందర్, నగర ప్రాంత కార్యదర్శి బుల్లెట్ పాండు, రాజేంద్రనగర్ డిపో కార్యదర్శి రాజయ్య, షాద్‌నగర్ డిపో మహిళా నాయకురాళ్లు డి. జ్యోతి, సరిత, మహేశ్వరం డిపో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకే తమ యూనియన్ స్వార్థం లేని పోరాటం చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని డిపోలలో మార్పు కోసమే ఈ యూనియన్ పనిచేస్తోందని, రాబోయే ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో తమ సంఘం విజయం సాధిస్తుందని తెలిపారు. గెలిచిన తర్వాత ఆర్టీసీలో సమూలమైన మార్పులు తీసుకువస్తామని ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. కాబట్టి జరగబోయే ఎన్నికల్లో ఈ యూనియన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.గతంలో అధికారంలో ఉన్న ఇతర సంఘాలు ఉద్యోగులను మోసం చేశాయని ఆయన విమర్శించారు. వేతన సవరణ బకాయిలను బాండ్ల రూపంలో ఇప్పించే పద్ధతి తెచ్చారని, 2017 బకాయిలు కూడా ఇప్పించలేకపోయారని మండిపడ్డారు. 2021 వేతన సవరణ బకాయిలను ఉద్యోగ విరమణ అయిన తర్వాత ఇస్తామని యాజమాన్యానికి ఆ సంఘాలే చెప్పాయని ఆరోపించారు.

విలీనానికి బదులుగా ఎన్నికలు నిర్వహించాలని కార్మిక శాఖాధికారికి లేఖలు ఇవ్వడంలోనే వారి చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుందన్నారు. ఒకవైపు ప్రభుత్వం వద్ద ఎన్నికలు పెట్టాలని కోరుతూ, మరోవైపు ఉద్యోగుల వద్ద విలీనం కావాలంటూ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి మోసపూరిత సంఘాలకు ఉద్యో గులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. పొరపాటున కూడా అటువంటి సంఘాలకు ఓటు వేయకుండా, ఈ యూనియన్ వైపు నిలిచి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాల్మోనెల్లా బ్యాక్టీరియా అంటే ఏమిటి

## ఇది ఎక్కడ ఉంటుంది ఎలా వ్యాప్తిస్తుంది



సాల్మోనెల్లా అనే బ్యాక్టీరియా కలుషితమైన ఆహారం, నీరు, పెంపుడు జంతువులు, పక్షులు, సరీసృపాలు, అలాగే కలుషితమైన వస్తువులు, ఉపరితలాల ద్వారా మనుషులకు వ్యాపిస్తుంది. ఆహారంతో వచ్చే అనారోగ్యాలకు కారణమయ్యే ముఖ్యమైన బ్యాక్టీరియాల్లో ఇది ఒకటి. మనం రోజువారీ జీవితంలో తాకే అనేక వస్తువులు, ఆహార పదార్థాలు, జంతువుల ద్వారా ఇది వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఆహారాన్ని సురక్షితంగా నిర్వహించడం చాలా ముఖ్యం. తాజాగా అమెరికాలో సాల్మోనెల్లాతో సంబంధం ఉన్న 10 వ్యాప్తి ఘటనలను అధికారులు గుర్తించారు. వీటిలో జలపెనో మిరపకాయలు, ఇంటి వద్ద పెంచే పౌల్ట్రీ, గుడ్లు, మునగ ఆకుల పొడి, తాబేళ్లు, ఊసరవెల్లులు, గెక్కోలు, బియర్డ్‌డ్ డ్రాగన్స్ వంటి వివిధ వనరులు ఉన్నాయి. గత కొన్నేళ్లలో హోమ్ డెలివరీ భోజనాలు, డ్రై డాగ్ ఫుడ్, తర్బూజా, లోప్, కీరదోస, తరిగిన ఉల్లిపాయలు, అల్ఫాల్ఫా మొలకలు, తులసి, పిండి, పచ్చి కుకీ డో, చేపలు, మాంసం, చార్కుటరీ మాంసం, పిస్తా క్రీమ్, పీనట్ బటర్ వంటి ఆహార పదార్థాలతో కూడా సాల్మోనెల్లా వ్యాప్తి నమోదైంది.

**ఎక్కడ ఉంటుంది..**

సాల్మోనెల్లా ప్రధానంగా మనుషులు, జంతువులు, పక్షులు, కీటకాల జీర్ణాశయాల్లో ఉంటుంది. ఇవి విసర్జించే మలంతో బ్యాక్టీరియా బయటకు వచ్చి, అది తాకిన ఆహారం, నీరు, మట్టి, వస్తువులు లేదా ఇతర ఉపరితలాలను కలుషితం చేస్తుంది. అనుకూల పరిస్థితుల్లో సాల్మోనెల్లా నీటిలో కొన్ని వారాల పాటు, మట్టి లేదా ఆహారంలో సంవత్సరాల పాటు జీవిస్తుంది. ఈ బ్యాక్టీరియా సాధారణంగా 35 నుంచి 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, తటస్థ ఆమ్లత్వం, అధిక తేమ ఉన్న పరిస్థితుల్లో వేగంగా పెరుగుతుంది. అయితే వివిధ పరిస్థితులకు తట్టుకునే సామర్థ్యం కూడా సాల్మోనెల్లాకు ఉంటుంది. తక్కువ ఉష్ణోగ్రతలు, అధిక లేదా తక్కువ ఆమ్లత్వం వంటి పరిస్థితుల్లో కూడా కొంతకాలం జీవించగలగడం వల్ల ఇది అనేక రకాల వాతావరణాల్లో, ఆహారాల్లో కనిపించే అవకాశం ఉంటుంది. సాల్మోనెల్లా మనుషులకు ప్రధానంగా ఫీకల్-ఓరల్ మార్గంలో సోకుతుంది. అంటే సోకిన మనిషి లేదా జంతువు మలంలో ఉన్న బ్యాక్టీరియా చేతులు, ఆహారం, నీరు లేదా ఇతర వస్తువుల ద్వారా మరో వ్యక్తి నోటికి చేరినప్పుడు ఇన్ఫెక్షన్ ఏర్పడుతుంది. సాల్మోనెల్లాలో 2,500కు పైగా రకాలను గుర్తించినప్పటికీ, వాటిలో సుమారు 100 రకాలు మాత్రమే మనుషుల్లో అనారోగ్యానికి కారణమవుతాయి. సాల్మోనెల్లా ఎంటెరిటిడిస్, సాల్మోనెల్లా టైఫిమ్యూరియం వంటి రకాలు ఎక్కువగా ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి.

# సమయానికి రాని బస్సులు - ప్రయాణికుల ఇబ్బందులు

- పొంతన లేని సమాధానం చెప్పిన సంబంధిత అధికారులు,
- అధికారుల తీరుపై మండిపడ్డ వికారాబాద్ ఎస్ఎఫ్ఐ నాయకులు



వికారాబాద్, సెప్టెంబర్ 10 ( తెలంగాణ దైలి న్యూస్ ) : సమయానికి బస్సులు రాక అవస్థలు పడుతున్న ప్రయాణికులు, వికారాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో హైదరాబాద్ వెళ్లే బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూసిన ప్రయాణికులు, అధికారులకు సమాచారం ఇచ్చిన సరైన సమాధానం చెప్పని సంబంధిత అధికారులు, డిపో మేనేజర్ నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, మాట్లాడుతూ.. ?వికారాబాద్ డిపో నుంచి హైదరాబాద్‌కు సాధారణ, ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సుల సంఖ్య అత్యంత స్వల్పంగా ఉంది. ఉదయం కాలేజీలకు వెళ్లే వేళలోనూ, సాయంత్రం ఇళ్లకు తిరిగి చేరే వేళలోనూ బస్సులు లేకపోవడంతో విద్యార్థినులు, ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల మధ్య ఒక్క బస్సు కూడా అందుబాటులో లేకపోవడం ప్రయాణికుల పట్ల అధికారుల ఉదాసీనతకు అద్దం పడుతోంది. తాండూరు వైపు నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సుల్లోనూ ఇదే దుస్థితి నెలకొంది. దీనివల్ల వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు గంటల తరబడి బస్టాండ్లలోనే పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ప్రాంతంలోనే ప్రయాణికులు ఇబ్బందులు పడడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ మండిపడ్డారు. తక్షణమే స్పందించి బస్సు సర్వీసులను పెంచాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాండు, చైతన్య, సాయి, తేజ, ఆమిర్, జుబేర్, మల్లికార్జున్, శివ తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీలో ఏలేటి వ్యాఖ్యలపై దుమారం - విరుచుకుపడ్డ మంత్రులు



**హైదరాబాద్ :**బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో అసెంబ్లీలో దుమారం రేగింది. సభలోలేని సభ్యులను సస్పెండ్ చేయడం బాధాకరమని అన్నారు. సభ ఉల్లంఘన జరిగినప్పుడు బీజేపీశాసనసభపక్ష నేతగా కొన్ని అంశాలను ప్రస్తావించాల్సిన అవసరం ఉందని అసెంబ్లీలో పేర్కొన్నారు. ఏ నియమ నిబంధనల ప్రకారంగా సస్పెండ్ చేశారని ప్రశ్నించారు. కొత్తగా ఏమైనా పుస్తకం తయారు చేసుకున్నారా ప్రశ్నించారు. గ్రామాల్లో ఏడు గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి రూల్ బుక్ నడుస్తుందా అడిగారు. బీఏసీలో చెప్పినట్లు సభ నడుపుతారా లేదా రాష్ట్రంలో అనేక సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 22ఏ పై ఎప్పుడూ చర్చిస్తారో చెప్పే వరకు సభలో మా ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార పార్టీ సభ్యులు మండిపడ్డారు. “సభలో లేనివారిని సస్పెండ్ చేయడం దారుణం. ఇష్టానుసారం సస్పెండ్ చేయడం బాధాకరం. రైతు సమస్యలపై చర్చ ఉంటుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది. బీఏసీలో చెప్పిన ప్రకారం సభ నడుపుతారా?” – ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేతగౌరవాన్ని కాపాడేలా మాట్లాడాలి : సభ ఔన్నత్యాన్ని కాపాడటం మనందరి బాధ్యతన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభ స్థానంలో ఉన్న వారి గౌరవాన్ని కాపాడేలా మాట్లాడాలని హితువు పలికారు.బీజేపీ సభ్యులకు ఇష్టంలేనట్లుంది : ఏ అంశంపైనైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న మంత్రి శ్రీధర్‌బాబు సభ కార్యక్రమాలను నిరంతరం అడ్డుకోవడం సమంజసమా అని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. సభ సజావుగా సాగడం బీజేపీ సభ్యులకు ఇష్టం లేనట్లుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని రోజులైనా సభ నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. దళిత వర్గాలు, బలహీనవర్గాల హక్కులను కాపాడాలని సూచించారు. సామాజిక న్యాయం చేయాలని లేకపోతే ఏమనాలని ప్రశ్నించారు. విద్యాశాఖలో తెచ్చిన సంస్కరణలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని, 22ఏ సమస్యపైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నామని వెల్లడించారు.వారిని సమర్థించడం మంచి పద్ధతి కాదు : బీజేపీ సభ్యుల వైఖరి మార్చుకుంటేనే మరింత ఎదుగుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. దళితులను అవమానించినవారిని సమర్థించడం మంచి పద్ధతి కాదని సూచించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడితే వారిని మెచ్చుకోవచ్చని పేర్కొన్నారు. ఎందుకు శుద్ధి చేశారో చెప్పండి : సభ సజావుగా జరగడం బీజేపీ సభ్యులకు ఇష్టంలేదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సభ్యసమాజం తలదించుకునేలా స్పీకర్‌పై ఇష్టానుసారం మాట్లాడతారా అని నిలదీశారు. నిరసన కార్యక్రమం చేస్తుంటే శుద్ధి చేయడం మంచి పద్ధతా? అని ప్రశ్నించారు. ఎర్రవల్లిలో దళితులు కార్యక్రమం చేసిన చోట శుద్ధి చేయడాన్ని ఏమనాలని?, ఖర్గే కూర్చున్న వేదికను ఎందుకు శుద్ధి చేశారో సమాధానం చెప్పాలని బీజేపీ సభ్యులను డిమాండ్ చేశారు. అప్పుడే సభకు వస్తాం : శాసనసభ నుంచి బీజేపీ వాకౌట్ చేసింది. ప్రభుత్వం అజెండా అంశాలను ముందే ఇవ్వట్లేదని బీజేపీ ఎమ్మెల్యేలు ఆరోపింటారు. స్పష్టమైన అజెండా ఇచ్చిన తర్వాతే సభ వస్తామని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

## ‘ఒకరి చావు కోరడం సమర్థనీయం కాదు’.. కేసీఆర్‌పై వ్యాఖ్యలకు ఎమ్మెల్యే వివరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 9:**



మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరణ ఇచ్చారు. (బుధవారం) మీడియాతో మా ట్లాడుతూ. ఒకరి చావు కోరడం ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. ముఖ్యమంత్రిని, దళిత అసెంబ్లీ స్పీకర్‌ను, మహిళా మంత్రులను అసభ్యకరంగా కులాల పేరుతో దూషిస్తూ వ్యక్తిగతంగా బూతులు తిడుతున్నారని మండిపడ్డారు. ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని.. స్పీకర్‌ను అసభ్యపదజాలంతో దూషించారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కడుపు మండి కేసీఆర్ వెంటనే అసెంబ్లీకి రావాలని, సమస్యలపై చర్చించాలని కోరినట్లు తెలిపారు.తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలదని.. కేసీఆర్ కుటుంబ ఒక్కరిదే కాదని ఎమ్మెల్యే అన్నారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎంపై, వారి కుటుంబ సభ్యులపై బూతులు తిడుతున్నారని ఫైర్ అయ్యారు. ‘మీ ఇంట్లో కూడా ఆడబిడ్డలు ఉన్నారు కదా. వారి ముందు ఇలా మాట్లాడుతారా. టీవీలలో మీ బూతులు వినలేక మహిళలు చెవులు మూసుకుంటున్నారు. మీ కుటుంబ సభ్యులు కూడా ఆ మాటలు వినలేక తలదించుకుంటున్నారు’ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తలిపారు. అలాగే, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కుమారుడు రాహుల్ గాంధీపై ‘ఎక్కడ సచ్చిందు రాహుల్ గాంధీ’ అని మూడు రోజుల క్రితం కరీం నగర్‌లో కేటీఆర్ మాట్లాడిన వీడియోలను ఈ సందర్భంగా మీడియాకు ఎమ్మెల్యే విడుదల చేశారు.

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త.. పీఆర్‌సీపై ప్రభుత్వం కీలక అడుగు



**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కీలక చర్య చేపట్టింది. 2వ వేతన సవరణ కమిషన్ (పీఆర్‌సీ) నివేదికను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోరారు. ఈ మేరకు రెండో పీఆర్సీ ఛైర్మన్ ఎన్. శివశంకర్‌కు లేఖ రాశారు.గతంలో నియమించిన రెండో వేతన సవరణ కమిషన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పీఆర్‌సీ అమలుపై ఉద్యోగ సంఘాల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. బకాయి ఉన్న డీఏలు విడుదల చేయాలని, పీఆర్‌సీ నివేదిక ఆధారంగా ఫిట్‌మెంట్ ప్రకటించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.ఈ అంశాలపై ఉద్యోగులు ఆందోళన బాట పట్టడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. పీఆర్‌సీ కమిషన్ వేగంగా నివేదిక సమర్పిస్తే.. దాని ఆధారంగా ఉద్యోగుల వేతన సవరణపై తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.కమిషన్ నివేదిక అందిన తర్వాత ఫిట్‌మెంట్, వేతన సవరణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీంతో పీఆర్‌సీ ప్రక్రియపై ఉద్యోగుల్లో మరోసారి ఆశలు నెలకొన్నాయి.

# తిరుమల పర్యటనలో ఉన్న మల్లారెడ్డిని కూడా సస్పెండ్ చేశారు

**హైదరాబాద్ :**తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ వేటుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీని తీవ్రంగా అభాసుపాలు చేస్తోందని, ప్రజా సమస్యలు, కీలకమైన జీవో 97, 22-ఏ వంటి అంశాలపై చర్చ జరగకుండా తప్పించుకునేందుకే విపక్ష సభ్యులను సస్పెండ్ చేస్తోందని ఆరోపించారు.సభకు రాకుండా తిరుమల పర్యటనలో ఉన్న మల్లారెడ్డితో పాటు, సభలో లేని పద్మారావు గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, కేటీఆర్, గంగుల కమలాకర్ పేర్లను కూడా సస్పెన్షన్ జాబితాలో చేర్చడం శాసనసభా చరిత్రలోనే హాస్యాస్ప దమని వ్యాఖ్యానించారు. శాసనసభా వ్యవహారాల మంత్రి చది విన జాబితా ఒకటైతే, స్పీకర్ ప్రకటించిన పేర్లు మరో విధంగా ఉన్నాయని తప్పుబట్టారు.తెలంగాణ సాధకుడు, మాజీ సీఎం కేసీఆర్ ఎలాంటి సస్పెన్షన్ వేటు వేయకుండా సభలోనే కూర్చోబెట్టుకున్నారని విమర్శించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ అంటే బీఆర్ఎస్‌కు ఎంతో గౌరవం ఉందని, ఆయనపై గౌరవంతోనే నాడు స్పీకర్ ఎన్నికలో అభ్యర్థిని కూడా నిలబెట్టలేదని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ నాయకులు నిత్యం ‘దళిత స్పీకర్’ అని వర్గీకరిస్తూ ఆయన ఇమేజ్‌ను డ్యామేజ్ చేస్తున్నారని మండిపడ్డారు. ఏఐ ఫేక్ ఫొటోలతో బీఆర్ఎస్ నేతలను నెగెటివ్‌గా వైరల్ చేసే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు వెళుతుంటే తమ నేతలను అరెస్ట్ చేయడం, జవహర్‌నగర్ పీఎస్ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటం ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని తలసాని ధ్వజమెత్తారు.



చావును కోరుకుంటూ వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే

# హైదరాబాద్‌లో మెట్రో, ఆర్టీసీ బస్సుల్లో ఒకే పాస్ నెలవారీ ధర రూ.7,500



**హైదరాబాద్:** మహానగర ప్రయాణికులకు ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తూ తెలంగాణ రవాణా శాఖ సరికొత్త ఉమ్మడి రవాణా విధానాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. ప్రస్తుతం వేర్వేరుగా ఉన్న ప్రయాణ టికెటింగ్ వ్యవస్థలను అనుసంధానిస్తూ, మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ఒకే పాస్‌తో ప్రయాణించే వీలును కల్పించే అవకాశాలను పరిశీలిస్తుంది. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ వినూత్న ఉమ్మడి రవాణా కార్డును అధికారికంగా ప్రారంభించేందుకు ప్రభుత్వంతో కలిసి ఆర్టీసీ యాజమాన్యం రంగం సిద్ధం చేస్తోంది.మూడు కేటగిరీలలో పాస్?లు : ప్రయాణికుల విభిన్న అవసరాలకు అనుగుణంగా ఈ ఉమ్మడి పాస్‌లను మూడు కేటగిరీలలో రూపొందించారు. కేవలం ఒక్క రోజు ప్రయాణించే వారి కోసం రోజువారీ పాస్, వారానికి ఒకసారి అవసరమయ్యే వారి కోసం వీక్లీ పాస్, నిత్యం ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థుల కోసం నెలవారీ పాస్ విధానాన్ని అమల్లోకి తీసుకు రానున్నారు. ఇందులో భాగంగా నెలవారీ పాస్ ధరను ప్రాథమికంగా రూ.7,500గా నిర్ణయిస్తూ ఆర్టీసీ అధికారులు ప్రభుత్వానికి తుది నివేదికతో పాటు ఛార్జీల ప్రతిపాదనలను సమర్పిం చారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధి వరకు : ఈ సరికొత్త పాస్ ద్వారా భాగ్యనగర ప్రయాణికులు మెట్రో సర్వీసులతో పాటు, ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిచే ఆర్డినరీ సర్వీసుల నుంచి మెట్రో లగ్జరీ ఏసీ బస్సుల వంటి వాహనాలలో ప్రయాణించే అవకాశం ఉంటుంది. ఈ సౌకర్యం నగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్ పరిధి వరకు చెల్లుబాటు అవుతుంది. అయితే, ప్రాథమిక దశలో కేవలం మెట్రో, ఆర్టీసీ సేవలకు మాత్రమే దీనిని పరిమితం చేశారు. హైదరాబాద్?లో నడిచే ఎంఎంటీఎస్ (వీమీ) లోకల్ రైళ్లను, సెట్విన్ బస్సులను ప్రస్తుతానికి ఈ ఉమ్మడి కార్డు పరిధిలోకి తీసుకురాలేదని అధికారులు చెబుతున్నారు.ఈ స్మార్ట్ కార్డ్ విధానం అమలులోకి వస్తే టికెట్ల కౌంటర్ల వద్ద నిరీక్షణ తగ్గడంతో పాటు, మెట్రో, బస్సులలో మధ్య మారే ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయని అధికారులు భావిస్తున్నారు.

## హైదరాబాద్ నారాయణ కాలేజీ విద్యార్థిపై క్లాస్‌మేట్స్ దాడి, కేసు నమోదు

**హైదరాబాద్ :**



హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. నారాయణ జూనియర్ కళాశాలకు చెందిన 16 ఏళ్ల విద్యార్థిపై సహ విద్యార్థులు దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.సంతోష్‌నగర్‌లోని నారాయణ జూనియర్ కళాశాలలో అబ్దుల్ రెహమాన్ బిన్ ఖలీద్ (16) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం పరీక్ష పత్రాలకు సంబంధించిన విషయంలో అతడికి, మరో ముగ్గురు సహ విద్యార్థులకు మధ్య వివాదం నెలకొంది. కళాశాల సిబ్బంది జోక్యం చేసుకుని గొడవను సద్దుమణిగేలా చేసి విద్యార్థులను ఇళ్లకు పంపించివేశారు.అయితే, కాలేజీ ముగిసిన తర్వాత ఇద్దరు విద్యార్థులు అబ్దుల్ రెహమాన్‌ను అడ్డగించి, ఫైట్ చేయాలంటూ సవాల్ విసిరారు. దీంతో అతను సంతోష్‌నగర్‌లోని 7బి గ్రౌండ్‌కు వెళ్లాడు. అక్కడ నిందితుల్లో ఒకరు అతడిపై విచక్షణారహితంగా దాడి చేయడంతో స్పృహతప్పి పడిపోయాడు. వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని అప్నా ఆసుపత్రికి తరలించారు.బాధితుడి తండ్రి ఖలీద్ బిన్ హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐఎస్ సదన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## రాయదుర్గంలో పాలిటెక్నిక్ విద్యార్థుల మెరుపు ధర్నా

**కొండాపూర్, సెప్టెంబర్ 9 :**



పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులు రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో రాస్తారోకో చేపట్టారు. జీఓ 97ను వెంటనే రద్దు చేయాలని, తమ విద్యా భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రాయదుర్గంలోని లిడ్క్యాప్ ముందున్న జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని విద్యార్థులు ఆరోపించారు. తమను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు సంవత్సరాల పాటు కష్టపడి చదివే తమ విద్యా కాలం, భవిష్యత్తు అనిశ్చితిలో పడే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల రాస్తారోకోతో పోలీసులు రంగంలోకి దిగారు. ఆందోళన విరమించాలని పోలీసులు సూచించినప్పటికీ విద్యార్థులు వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో పలువురు విద్యార్థులపై పోలీసులు చేయి చేసుకున్నారని విద్యార్థులు ఆరోపించారు.

# శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ - హరీశ్‌రావు, కేటీఆర్‌తో సహా 22 మంది

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై శాసన సభలో సస్పెన్షన్ వేటు పడింది. దీంతో ఈ సమావేశాలకు మొత్తంగా బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలు దూరంగా ఉండనున్నారు. శాసనసభ సజావుగా కొనసాగకుండా అడ్డుకుంటున్న బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌కు శ్రీధర్‌బాబు సిఫారసు చేయగా, స్పీకర్? అనుమతిస్తూ వేటు వేశారు. శాసనసభ నుంచి బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, అనిల్ జాదవ్, కౌశిక్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, కోవా లక్ష్మి, మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, విజేయుడు, కె.సంజయ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, కేపీ వివేకానందలపై సస్పెన్షన్ వేటు పడింది.సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు ప్రకటన : మూడో రోజు సభ ప్రారంభమైన వెంటనే ‘వి వాంట్ జస్టిస్’ అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసన సభా కార్యకలాపాలకు అడ్డు తగిలారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగించారు. దీంతో వారిని సభ నుంచి సస్పెండ్ చేయాలని శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించారు. దీంతో స్పీకర్ సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మార్షల్స్ అడ్డుకున్నారు.సభ సజావుగా నడిచేలా : సభాపతికి చేయాల్సిన అవమానాలన్నీ బీఆర్ఎస్ నేతలు చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అవమానాలు కొనసాగించే పరిస్థితి మానుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. సభాపతి సూచన చేస్తే వాదన పెట్టుకోకుండా సభ సజావుగా నడిచేలా చూడా లన్నారు. వెల్‌లోకి వచ్చి చేయాల్సిన అవమా నాలన్నీ చేసి స్పీకర్‌పై సవాల్ విసురుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మగౌరవానికి భంగం కలిగించే ప్రయత్నం చేయొద్దని కోరారు. విభజన తీసుకురావడానికి మరో ప్రయత్నం మంచిది కాదని, సభాపతితో పాటు వారి తల్లిని దూషిస్తే నిరసనలు తెలిపారని అన్నారు.న్యాయం కావాల్సింది బలహీ నవర్గాలకు : నిరసనలో భాగంగా దళిత సంఘా లు ఎర్రవల్లిలోని రోడ్డుపై నడిస్తే అక్కడ పసుపు నీళ్లతో శుద్ధి చేశారని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు నీటితో రోడ్డు శుద్ధి చేసి అవమానించడమే కాకుండా న్యాయం కావాలంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం కావాల్సింది బలహీనవర్గాలు, దళిత, గిరిజనులకని పేర్కొన్నారు. బీఆర్?ఎస్ చేతుల్లో అవమానానికి గురవుతున్న పేద ప్రజలకు న్యాయం జరగాలని చెప్పారు. విపక్ష నేతల ఆగడాలు, అవమానాలను ప్రభుత్వం సంయమనంతో భరిస్తోందని చెప్పారు. రాష్ట్రాన్ని విపక్ష నేతలు ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. దొరతనం పోకడలను భరించడానికి తెలంగాణ రాష్ట్రం సిద్ధంగా లేదని ఘాటుగా స్పందించారు.



## అభిషేక్ విధ్వంసాన్ని అడ్డుకున్న గిల్! కానీ, ఉన్నంతసేపు ఊచకోతే.. కేవలం 15 బంతుల్లోనే



షేర్ ఏ పంజాబ్ టీ20 లీగ్‌లో భాగంగా సోమవారం ఫాజిల్కా ఫాల్కన్స్ వర్సెస్ అమృత్‌సర్ సూర్మాస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో టీమిండియా స్టార్లు శుబ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ మెరుపులు మెరిపించారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ అయితే తనకు అలవాటైన దూకుడుతో దుమ్మురేపాడు. ఫోర్లు, సిక్సులతో అదరగొట్టాడు. బౌలర్ ఎవరనేది కూడా చూడకుండా భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. మొత్తం కేవలం 15 బంతుల్లోనే 6 ఫోర్లు, 4 సిక్సులతో విధ్వంసం సృష్టించి.. చివర్లో మాత్రం నిరాశగానే వెనుదిరగాడు.అదేంటి అంత అద్భుతంగా ఆడి చివర్లో నిరాశ ఎందుకంటే.. ఒక్క పరుగు దూరంలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. 49 పరుగుల వద్ద ప్రత్యర్థి కెప్టెన్ శుబ్‌మన్ గిల్ అందుకున్న సూపర్ క్యాచ్‌తో అభిషేక్ తుపాన్‌కు అడ్డుకట్ట పడింది. మొత్తంగా 15 బంతుల్లో 49 పరుగులు చేసిన అభిషేక్ బౌలింగ్‌లో ఆకట్టుకున్నాడు. ఏకంగా రెండు వికెట్లు తీసుకున్నాడు. దీంతో బ్యాట్, బాల్‌తో అదరగొట్టినందుకు అభిషేక్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఫాజిల్కా ఫాల్కన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. ఆ జట్టు కెప్టెన్ శుబ్‌మన్ గిల్ 35 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులతో 67 పరుగులు చేశారు. ప్రన్నూ ప్రతాప్, సన్వీర్ సింగ్ చెరో 40 పరుగులతో రాణించారు. ఇక 192 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన అమృత్‌సర్ సూర్మాస్ 19.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 195 పరుగులు చేసి, 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అభిషేక్ 49, ఓపెనర్ ధావన్ 37, రాహుల్ కుమార్ 53 పరుగులతో రాణించడంతో టార్గెట్ ఈజీ అయింది.

## పీఎం కిసాన్ డబ్బులు రూ.10వేలకు పెంపు!, 24వ విడతపై క్లారిటీ ఇచ్చిన కేంద్రం!



రైతన్నలకు అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం కిషాన్ డబ్బులను రూ.6వేల నుంచి రూ.10వేల పెంచబోతున్నారని గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారంపై తాజాగా కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఈ ప్రచారంలో వాస్తవం లేదని.. లబ్ధిదారులు అలాంటి వాటిని నమ్మొద్దని స్పష్టం చేసింది. దేశ వ్యాప్తంగా ఉన్న రైతన్నలకు అండగా నిలిచేందుకు పెట్టుబడి సహాయం కింద కేంద్రం పీఎం కిసాన్ పేరుతో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఏడాదిలో 3 సార్లు ఎకరానికి రూ.2వేల చొప్పున మొత్తం రూ.6వేలు ఈ పథకం కింద ప్రభుత్వం అందజేస్తుంది. ఇప్పటికే విజయవంతంగా 23 విడతల డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసిన కేంద్రం.. తాజాగా 24వ విడత డబ్బులు వేసేందుకు కూడా సిద్ధమైంది.పీఎం కిసాన్ రూ.10వేలకు పెంపు.. కేంద్రం క్లారిటీఅయితే ఈ సారి కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ కింద ఇచ్చే వార్షిక సాయాన్ని రూ. 6,000 నుండి రూ. 10,000కు పెంచనుందంటూ సోషల్ మీడియాలో గత కొన్ని రోజులు జోరుగా ప్రచారం సాగుతోంది. దీంతో తాజాగా ఈ ప్రచారంపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. పీఎం కిసాన్ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా స్పందిస్తూ, ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని.. ఇది రైతులను తప్పుదోవ పట్టించే పనని స్పష్టం చేసింది.గతంలో మాదిరిగానే అర్హులైన రైతు కుటుంబాలకు ఏడాదికి రూ. 6,000 మాత్రమే అందుతాయని క్లారిటీ ఇచ్చింది. ఈ మొత్తాన్ని మూడు సమాన విడతల్లో అంటే ఒక్కో విడతకు రూ. 2,000 చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తారని చెప్పింది. కాబట్టి సోషల్ మీడియాలో వచ్చే ఇలాంటి ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేసింది.పీఎం కిసాన్ 24వ విడత ఎప్పుడు వస్తుంది?అయితే దేశంలో వర్షాలు లేక చాలా మంది రైతులు వేసినా పంటలు విత్తులు రాక మళ్లీ వేయాల్సి వస్తుంది. దీని వల్ల రైతులకు ఆర్థిక భారం పెరుగుతుంది. దీంతో తెలంగాణలో కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రైతు భరోసా కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే 24వ విడత ఎప్పుడు విడుదల చేస్తారన్న దానిపై ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వలేదు.

## భారత్, జపాన్ క్రికెట్ చరిత్రలోనే అపూర్వ ఘట్టం




బీసీసీఐ క్రీడాభిమానులకు ఒక ఊహించని సంచలన వార్త అందించింది. భారత్, జపాన్ పురుషుల జట్ల మధ్య సెప్టెంబర్ 22న ఒక చారిత్రాత్మక టి20 అంతర్జాతీయ మ్యాచ్ జరగనుంది. ఇరు దేశాల దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవం సందర్భంగా ఈ చారిత్రాత్మక మ్యాచ్?ను నిర్వహిస్తున్నారు. భారత క్రికెట్ చరిత్రలోనే ఇది ఒక నూతన అధ్యాయానికి నాంది కానుంది. జపాన్, భారత్ పురుషుల క్రికెట్ జట్లు అంతర్జాతీయ స్థాయిలో ఒక మ్యాచ్‌లో తలపడటం ఇదే తొలిసారి. ప్రపంచంలోనే అత్యంత పవర్ఫుల్ క్రికెట్ శక్తిగా వెలుగొందుతున్న టీమిండియా, ఇప్పుడిప్పుడే క్రికెట్ రంగంలో అడుగులు వేస్తున్న జపాన్ మధ్య జరిగే ఈ మ్యాచ్ సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా జరగనుంది. తోచిగి ప్రావిన్స్‌లో ఉన్న ఈ స్టేడియంలో సెప్టెంబర్ 22న ఈ మ్యాచ్ నిర్వహించనున్నట్లు బిసిసిఐ అధికారికంగా వెల్లడించింది.

ఇరు దేశాల ప్రధానుల చొరవతో స్పోర్ట్ 75

భారత్, జపాన్ దేశాల మధ్య దౌత్య బంధం మొదలై 75 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. జపాన్ ప్రధాని సనా యె తకైచి, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల ఫలంగా రూపుదిద్దుకున్న స్పోర్ట్ 75 కార్యక్రమానికి ఇది తొలి పునాది. క్రీడల ద్వారా ఇరు దేశాల ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యం. 2036లో ఒలింపిక్స్, పారాలింపిక్స్ క్రీడలను నిర్వహించాలనే భారత్ ఆశయానికి జపాన్ సహకారం ఎంతగానో తోడ్పడనుంది.తూర్పు ఆసియాలో క్రికెట్ విస్తరణకు బీసీసీఐ అడుగులుఈ చారిత్రాత్మక సంఘటనపై బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జీత్ సైకియా స్పందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. జపాన్ వేదికగా రెండు దేశాల పురుషుల జట్లు టీ20 మ్యాచ్ ఆడటం క్రికెట్ ప్రపంచంలోనే అతిపెద్ద మలుపు అని ఆయన కొనియాడారు. భారత జట్టు సరికొత్త వేదికపై అడుగుపెట్టడం వల్ల తూర్పు ఆసియా ప్రాంతంలో క్రికెట్ ఆదరణ ఊపందుకుంటుందని, బీసీసీఐ ఈ అద్భుతమైన చొరవలో భాగస్వామి కావడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వాలని భారత్ పట్టుదలతో కృషి చేస్తోంది. జపాన్ వంటి క్రీడా రంగానికి పెద్దపీట వేసే దేశంతో పొత్తు పెట్టుకోవడం వల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధి, నైపుణ్యాల మార్పిడి వేగవంతమవుతాయి. క్రికెట్ మ్యాచ్ ద్వారా మొదలవుతున్న ఈ భాగస్వామ్యం రాబోయే రోజుల్లో ఇతర క్రీడలకు విస్తరించి ఇరు దేశాల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయనుంది.

## బిల్లు చెల్లింపును మరచిపోయిన వెంటనే చేయవలసిన పనులు:



విషయంలో చాలా మంది ఈ పొరపాటు చేస్తారు. ఈఎంఐ మొత్తం చిన్న మొత్తమే కదా, ఒక నెల ఆలస్యంగా చెల్లించినా పెద్ద సమస్యేమీ కాదని వారు అనుకుంటారు. డబ్బు కొరత, తేదీని మర్చిపోవడం వంటి కారణాల వల్ల వారు జువీ× మొత్తాన్ని ఆలస్యంగా చెల్లించవచ్చు. కానీ ఈ చిన్న పొరపాటు పెద్ద నష్టాలకు కారణం కావచ్చు. ఇక్కడ నష్టం కేవలం డబ్బును కోల్పోవడం మాత్రమే కాదు. క్రెడిట్ స్కోర్‌లో తగ్గుదల కూడా ఒక పెద్ద నష్టమే. క్రెడిట్ కార్డ్ బిల్లు లేదా లోన్ వాయిదా చెల్లించేటప్పుడు ప్రజలు తరచుగా కేవలం రూ. 500 లేదా రూ. 1,000 వంటి చిన్న మొత్తాలను తేలికగా తీసుకుంటారు.ఇంత చిన్న మొత్తం మన ఆర్థిక పరిస్థితిలో ఏ పెద్ద మార్పు తెస్తుంది? అని చాలా మంది అనుకుంటారు. కానీ మీ 'క్రెడిట్ హెల్త్' విషయానికి వస్తే పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. మీరు చిన్న మొత్తాలను తేలికగా తీసుకుంటే, మీరు తప్పు చేస్తున్నట్లే. ఒక చిన్న అజాగ్రత్త కూడా మీ ఆర్థిక భవిష్యత్తుపై చెడు ప్రభావాన్ని చూపి, మీ క్రెడిట్ స్కోర్‌ను తగ్గించగలదు.చెల్లించాల్సిన మొత్తం కంటే సమయమే ముఖ్యం:బకాయి ఉన్న బిల్లు మొత్తం కంటే అది ఎంతకాలంగా చెల్లించకుండా ఉంది అనేది చాలా ముఖ్యం. మీ చెల్లింపులు ఎంతకాలంగా ఆలస్యం అవుతున్నాయి అన్నదే అత్యంత ముఖ్యమైన అంశం. ఆలస్యంగా చెల్లింపులు చేయడం అలవాటుగా మారితే, అది నేరుగా మీ క్రెడిట్ స్కోర్‌ను తగ్గిస్తుంది. వాస్తవానికి, మీ తిరిగి చెల్లింపుల చరిత్రే మీ ఆర్థిక విశ్వసనీయతను నిర్ణయిస్తుంది. ఇందులో ఏవైనా లోపాలు ఉంటే, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల వద్ద మీ విశ్వసనీయత తగ్గుతుంది.భారతదేశంలో నాలుగు ప్రధాన క్రెడిట్ బ్యూరోలు ఉన్నాయి. అవి: ట్రాన్స్‌యూనియన్ సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్విఫాక్స్, సిఆర్ఐఎఫ్ హైమార్క్. ఈ కంపెనీలు వినియోగదారుల లావాదేవీలు, రుణ తిరిగి చెల్లింపుల రికార్డుల ఆధారంగా మీ క్రెడిట్ స్కోర్‌ను 300 నుండి 900 వరకు నిర్ణయిస్తాయి. చెల్లింపు సమయానికి చేయనప్పుడు ఆ సమాచారం ఈ బ్యూరోలకు నివేదిస్తాయి. దీంతో మీ స్కోర్ తగ్గడం ప్రారంభమవుతుంది.

బిల్లు చెల్లింపును మరచిపోయిన వెంటనే చేయవలసిన పనులు:

మీరు వాయిదా చెల్లింపును మరచిపోతే నష్టాలను నివారించడానికి కొన్ని తక్షణ చర్యలు తీసుకోవాలి. మొదటిది, మీరు బకాయి ఉన్న బిల్లును ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలి. దానిని మరుసటి రోజుకు ఎప్పుడూ వాయిదా వేయకూడదు. రెండవది బిల్లు చెల్లించిన తర్వాత ఏవైనా ఆలస్య రుసుములు లేదా జరిమానాలు ఉన్నాయేమో తనిఖీ చేయాలి. ఏవైనా అదనపు రుసుములు ఉంటే, వాటిని మీరు వెంటనే చెల్లించాలి.మూడవ ముఖ్యమైన విషయం ఏమిటంటే చెల్లింపు చేసిన తర్వాత రుణదాత రికార్డులను తనిఖీ చేసి, మీ ఖాతా అప్‌డేట్ అయినట్లు నిర్ధారించుకోవడం. నాలుగవ విషయం ఏమిటంటే ఏవైనా తప్పుడు నమోదులు ఉన్నాయేమో చూడటానికి మీ క్రెడిట్ రిపోర్ట్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం. ఐదవ, అత్యంత ముఖ్యమైన విషయం

## భారత క్రికెట్‌లో సంచలనం.. వయసు మార్చి, దొరికిపోయిన యంగ్ ప్లేయర్.. బీసీసీఐ వేటు



:ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో సిరీస్‌కు సిద్ధమవుతున్న భారత యువ జట్టులో తీవ్ర కలకలం రేగింది. వయసు పెంపుదలలో తీవ్ర అవకతవకలకు పాల్పడినట్లు తేలడంతో యంగ్ క్రికెటర్ రోహిత్ యాదవ్‌ను బీసీసీఐ జట్టు నుంచి తక్షణమే తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ పరిధిలో ఏజ్ గ్రూప్ క్రికెట్ ఆడుతున్న రోహిత్ యాదవ్ వయసు సమాచారంలో తీవ్ర వ్యత్యాసాలు ఉన్నట్లు అంతర్గత విచారణలో తేలింది. అతడి అసలు వయసుకు, సమర్పించిన ధ్రువీకరణ పత్రాలకు మధ్య ఏకంగా 27 నెలల వ్యత్యాసం ఉన్నట్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ (సిఏబి) గుర్తించింది. జనన ధ్రువీకరణ పత్రంలో పుట్టిన సంవత్సరాన్ని ఏకంగా మూడుసార్లు మార్చినట్లు విచారణాధికారులు ఆధారాలు సేకరించారు. ఇటీవల జరిగిన శ్రీలంక పర్యటనలోనూ రోహిత్ యాదవ్ భారత అండర్-19 జట్టుకు ప్రాతినిధ్యం వహించడం గమనార్హం.

ఈ అవకతవకలపై స్పందించిన బీసీసీఐ జూనియర్ సెలక్షన్ కమిటీ రోహిత్ యాదవ్‌పై కఠిన చర్యలు చేపట్టింది. రాజ్‌కోట్, అహ్మదాబాద్ వేదికలుగా ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరగబోయే వన్డే, మల్టీ-డే సిరీస్‌లకు సెలక్ట్ చేసిన జట్టు నుంచి అతడిని తప్పించింది. రోహిత్ స్థానంలో వన్డే జట్టులోకి సౌరాష్ట్రకు చెందిన ఆర్యన్ సవసానిని, మల్టీ-డే మ్యాచ్‌ల కోసం హర్యానాకు చెందిన తన్మయ్ బలోదాను భారత సెలెక్టర్లు జట్టులోకి ఎంపిక చేశారు. వయసు మోసాలపై బీసీసీఐ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తుందని మరోసారి స్పష్టం చేసింది.ఆస్ట్రేలియాతో తలపడనున్న భారత సవరించిన జట్టు

సవరించిన భారత అండర్-19 వన్డే జట్టుకు లక్ష్య రాయ్‌చందాని సారథ్యం వహించనుండగా, యశ్‌బర్ధన్ చౌహాన్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఈ జట్టులో ఆర్యవీర్ సెహ్వాగ్, అన్వయ్ ద్రావిడ్, వి.కె.వినీత్, కుషాగ్ర ఓఝా లాంటి ప్రతిభావంతులైన కుర్రాళ్లు ఉన్నారు. మల్టీ-డే మ్యాచ్‌ల జట్టుకు యశ్‌బర్ధన్ చౌహాన్ కెప్టెన్‌గా, లక్ష్య రాయ్‌చందాని డిప్యూటీగా వ్యవహరిస్తారు. ఈ జట్టులో సాగర్ విర్క్, అయాన్ అక్రమ్, మానవ్ కృష్ణ, ప్రణవ్ రాఘవేంద్ర చోటు దక్కించుకున్నారు.భారత్, ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ సెప్టెంబర్ 18న రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో ప్రారంభం కానుంది. రెండో వన్డే సెప్టెంబర్ 21న, మూడో వన్డే సెప్టెంబర్ 23న ఇదే మైదానంలో జరుగుతాయి. అనంతరం

## ఇంట్లోనే ఎస్‌బీఐ ఈకేవైసీ చేసుకోవడం ఎలా? ఈ లింక్‌లను మాత్రం క్లిక్ చేయొద్దు



ఎస్‌బీఐ ఖాతాదారులు తమ ఖ్జ (ఖఅశీష ్శీబతీ జబర్శీఎవతీ) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఉన్న ఖాతాకు =వ-ఖ్జ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే అధికారిక ఆన్‌లైన్ మార్గాల్లో ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అయితే కేవైసీ పేరుతో వచ్చే నకిలీ ూమీలు, వాట్సాప్ మెసేజ్‌ల విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా స్వయంగా ఎస్‌బీఐ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించడం సురక్షితమని ఎస్‌బీఐ సూచిస్తోందిఒక కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉండవచ్చా?11న స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.. కారణం కొత్త ఇల్లు నిర్మించేటప్పుడు పునాది లెవల్ వరకు ఎంత ఖర్చు ? ఆండ్రాయిడ్ లోగో ఆకుపచ్చ రోబోట్‌లా ఎందుకు ఉంటుంది?

ఎంచుకోండి: అందుబాటులో ఉన్న ఆప్షన్లలో కేవైసీ అప్‌డేట్ కేవైసీ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.అవసరమైన వివరాలు ఇవ్వండి: అవసరమైతే మీను నమోదు చేసి, స్క్రీన్‌పై కనిపించే కేవైసీ వివరాలను పరిశీలించండి. మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేయాలి.అవసరమైన పత్రాలు సమర్పించండి: మీ కేవైసీలో ఏ వివరాలను మార్చుతున్నారనే దానిపై ఆధారపడి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి రావచ్చు. ధృవీకరించండి: వివరాలను పరిశీలించిన తర్వాత రిక్వెస్ట్‌ను సబ్మిట్ చేసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ూూతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.

ఎస్‌బీఐ పరిశీలన తర్వాత కేవైసీ అప్‌డేట్: మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ పరిశీలించిన తర్వాత ఖ్జ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తుంది.కొన్ని సందర్భాల్లో ఎస్‌బీఐ అధికారిక కేవైసీ అప్‌డేట్ సదుపాయం ద్వారా కూడా మీ వివరాలను గుర్తించి కేవైసీ ప్రక్రియను కొనసాగించవచ్చు. ఇందులో పుట్టిన తేదీ, పాన్, సీఐఎఫ్ నంబర్ లేదా అకౌంట్ నంబర్ వంటి వివరాలతో గుర్తింపు ప్రక్రియ ఉండవచ్చు.ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయి ఖ్జ లేదా ఖ్జ ఖజూూఖ్వకు సంబంధించిన ఆప్షన్ కోసం చూడవచ్చు. సాధారణంగా కేవైసీ కోసం అడిగే పత్రాలను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.:ఏ వివరాలను అప్‌డేట్ చేస్తున్నారనే దానిపై పత్రాల అవసరం ఆధారపడి ఉంటుంది. పత్రాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అధికారిక పత్రాలు ఉన్నాయి.మోసాల విషయంలో జాగ్రత్త:మీకు వంటి మెసేజ్‌లు లేదా ద్వారా వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఎస్‌బీఐ హెచ్చరిస్తోంది. అలాగే తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దు. ఆ లింక్ ద్వారా మీ లాగిన్ వివరాలు, ూూ, కార్డు వివరాలు లేదా ఇతర బ్యాంకింగ్ సమాచారం దొంగిలించే అవకాశం ఉంటుంది.

## ఏదో ఓ ముద్దు పెట్టినంత మాత్రానా ఇదేం అడల్ట్ సినిమా కాదు




సూర్యదేవర నాగ వంశీ నిర్మించిన ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్ ప్రీ-రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో గ్రాండ్ గా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నిర్మాత నాగ వంశీ మాట్లాడుతూ.. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన తమ చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. దర్శకుడు ఆదిత్య హాసన్ తెరకెక్కించిన ఈ చిత్రం సెప్టెంబర్ 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా, ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్ ట్రైలర్‌పై వచ్చిన చిన్నపాటి వివాదం గురించి నాగ వంశీ స్పందించారు. 90'ం మిడిల్ క్లాస్ బయోపిక్ తీసిన దర్శకుడి నుండి ఇలాంటి ట్రైలర్ ఆశించలేదన్న విమర్శలకు ఆయన సమాధానం ఇచ్చారు. ప్రతి దర్శకుడు తమ ప్రతిభ మేరకు ఎలాంటి కథలైనా చెప్పవచ్చని, సినిమాను చూసే ముందు దర్శకుడు ఇచ్చిన ఇంటర్వ్యూను చూడమని సూచించారు. "ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అమ్మాయిని కలవడం, ప్రేమించడం కామన్. అవి సినిమాటిక్‌గా చూపించడంలో తప్పు లేదు" అని ఆయన అన్నారు. ఒక అమ్మాయి, అబ్బాయి మధ్య బంధాన్ని, వారి మధ్య ఉండే సంబంధాన్ని ఎంత స్వచ్ఛంగా, ప్యూర్‌గా చూపించారో సినిమా చూస్తే తెలుస్తుందని నాగవంశీ అన్నారు.సాధారణ తెలుగు సినిమాల్లో చూపించే ఇంటి సమస్యలు, కుటుంబ గొడవలకు భిన్నంగా, ఒక జంట ప్రాక్టికల్‌గా ఎదుర్కొనే సమస్యలను ఈ సినిమాలో చాలా బాగా చూపించారని వంశీ వివరించారు. ఈ సినిమాను గర్ల్‌ఫ్రెండ్‌తో, భార్యతో లేదా తల్లితో సహా ఎవరితోనైనా కలిసి చూడవచ్చని, ఇది ఎమోషన్స్ పంచుకునే కుటుంబ చిత్రమని స్పష్టం చేశారు. ట్రైలర్‌లో కనిపించిన ముద్దు సన్నివేశం ఆధారంగా సినిమాను అడల్ట్ ఫిల్మ్‌గా భావించవద్దని ప్రేక్షకులను కోరారు."రెండు గంటల ఇరవై నిమిషాల నిడివి ఉన్న ఈ చిత్రంలో దాదాపు గంటా నలభై నిమిషాలు వైష్ణవి, ఆనంద్ మాట్లాడుకుంటూ ఉంటారు. ఆ మాటలకూ మీరు ఎంత కనెక్ట్ అయితే సినిమా అంత పెద్ద విజయం సాధిస్తుంది" అని నాగ వంశీ తెలిపారు.నిజామాబాద్, వనపర్తి వంటి రూరల్ తెలంగాణ ప్రాంతం నుండి వచ్చిన కాన్ఫిడెన్స్ తక్కువ ఉన్న కుర్రాడు, ఒక కాన్ఫిడెంట్ అమ్మాయి ప్రేమలో పడితే వారి బంధం ఎలా ఉంటుందో ఈ సినిమాలో చక్కగా చూపించారని వివరించారు. ఆర్థిక నేపథ్యం ఆధారంగా సంబంధాలు ఎలా ప్రభావితమవుతాయో కూడా సినిమాలో ఉంటుందని తెలిపారు. అలాగే తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాలు, కుటుంబ కథా చిత్రాలు ఇష్టమైన జానర్ అని వంశీ వెల్లడించారు. ఏం మాయ చేసావే వంటి చిత్రాలను చూసినప్పుడు అలాంటి సినిమాలు తీయాలని కోరిక ఉండేదని గుర్తు చేసుకున్నారు. ఎపిక్ మొదటి భాగంలో హృదయాన్ని హత్తుకునే మూడు, నాలుగు సన్నివేశాలు ఉన్నాయని, ప్రేమించుకునే జంటలు ఈ సినిమాతో తప్పకుండా కనెక్ట్ అవుతారని అన్నారు.

## ఆనంద్ ఏ పాత్ర చేసినా సహజంగా ఒదిగిపోతాడు



బ్లాక్ బస్టర్ 'బేబీ' జోడీ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన మోస్ట్ అవైటెడ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్'. '90ం' వెబ్ సిరీస్ తో తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న యువ దర్శకుడు ఆదిత్య హాసన్, ఈ చిత్రంతో వెండితెరకు దర్శకుడిగా పరిచయం అవుతుండటం విశేషం. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. 'బేబీ' జోడీ, '90ం' దర్శకుడి కలయికలో సితార నిర్మించిన సినిమా కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా యువతలో తారస్థాయి అంచనాలను ఏర్పరచుకున్న 'ఎపిక్' చిత్రం, సెప్టెంబర్ 11, 2026న థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా హైదరాబాద్ లోని దస్‌పల్లా హోటల్ లో మంగళవారం సాయంత్రం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. "అర్జున్ రెడ్డి ప్రమోషన్స్ సమయంలో మేము అమెరికా వెళ్లాం. అప్పుడు అక్కడ ఆనంద్ ఐటీ జాబ్ చేస్తున్నాడు. ఆ సమయంలో కలిసినప్పుడు సినిమాల గురించి మాతో మాట్లాడేవాడు. చూస్తే ఐటీ జాబ్ చేస్తున్నాడు, కానీ మాకు ఉన్నంత సినిమా పిచ్చి ఉందేంటని అప్పుడే అనుకున్నాను. కట్ చేస్తే దొరసాని సినిమాతో హీరో అయిపోయాడు. ఆ తర్వాత మిడిల్ క్లాస్ మెలోడీస్, బేబీ సినిమాలు చేశాడు. ఆనంద్ ఏ పాత్ర చేసినా, ఆ పాత్రలో సహజంగా ఒదిగిపోతాడు. అలాగే వైష్ణవి కూడా షార్ట్ ఫిలిమ్స్ నుంచి ఇక్కడివరకు వచ్చారు. 90ం సిరీస్ లో మొదట సుప్పిని సుద్దపూసని చూసి నవ్వుకున్నాను. ఆ తర్వాత ఇంట్లో పిల్లలు చూస్తుంటే, వాళ్ళతో కలిసి సిరీస్ చూశాను. ఆదిత్య గొప్పగా రాశాడు. ఒక కొత్త రచయిత రాశాడనే ఫీలింగ్ కలగలేదు. అనుభవమున్న రచయిత రాశాడు అనిపించింది. ఇప్పుడు ఎపిక్ కూడా టీజర్ బాగుంది, ట్రైలర్ బాగుంది. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అంటే నాకు చాలా ఇష్టం. సెప్టెంబర్ 11న విడుదలవుతున్న ఎపిక్ సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్." అన్నారు.

## ఇప్పుడు చూస్తారు తెలుగు ఇండస్ట్రీ రేంజ్ ఏంటో.



క్రేజీ హీరో విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ 'దొరసాని' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఆనంద్ నటనకు మంచి మార్కులు పడ్డాయి. వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు ఆనంద్. ఇక ఇప్పుడు ఎపిక్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు.

ఆనంద్ దేవరకొండ నటించిన ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్ ట్రైలర్ లాంచ్ వేదికపై విజయ్ దేవరకొండ స్పీచ్ అదరగొట్టారు. తన తమ్ముడు ఆనంద్‌కు అండగా నిలిచిన విజయ్, ఆనంద్ సినిమా ఎంపికలను, సొంత మార్గాన్ని సృష్టించుకోవడాన్ని ఎంతగానో ప్రశంసించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, ఆనంద్ ఎప్పుడూ తనను అనుసరించేవాడని, అయితే ఇప్పుడు అతను తన స్వంత గుర్తింపును ఏర్పరచుకున్నాడని అన్నారు విజయ్. ఎపిక్ ఆనంద్ ఫిల్మోగ్రఫీలో మరో అద్భుతమైన చిత్రంగా నిలుస్తుందని విజయ్ ధీమా వ్యక్తం చేశారు. 90s సిరీస్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన దర్శకుడు ఆదిత్య హాసన్‌ను విజయ్ ప్రత్యేకంగా కొనియాడారు. 90s సిరీస్‌ను చూడటానికి తాను యాప్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకున్నానని, ఆదిత్య సినిమా చేస్తే తప్పకుండా చూడాలని అప్పుడే అనుకున్నానని తెలిపారు. అలాగే, ఎపిక్ చిత్రంలో నటించిన వైష్ణవి చైతన్యను ఒక టాలెంటెడ్ యాక్ట్రెస్ అని అన్నారు విజయ్.ప్రస్తుతం తెలుగు సినిమా పరిశ్రమ దూసుకుపోతుందని విజయ్ అన్నారు. ఆపరేషన్ టీఎఫ్ఐగా తాను పిలిచే ఈ దశలో దర్శకులు అద్భుతమైన కథలను రాస్తున్నారని, నటీనటులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. తాను చూసిన రాబోయే నాలుగు చిత్రాల గ్లింప్స్ బట్టి, ఈ ఏడాది "100 శాతం స్ట్రైక్ రేట్" సాధిస్తుందని విజయ్ ధీమాగా చెప్పారు. సెప్టెంబర్ 11న ఆనంద్ ఎపిక్, అక్టోబర్‌లో తన సినిమా, నవంబర్‌లో రష్మిక సినిమా, డిసెంబర్‌లో బాలయ్య గారి దాదా, ప్రభాస్ ఫౌజీ వంటి అనేక చిత్రాలు వరుసగా వస్తున్నాయని అన్నారు విజయ్నటుడిగా తన కెరీర్‌కు మించి, ప్రజలకు స్ఫూర్తిని, ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వడమే తన అతిపెద్ద లక్ష్యమని విజయ్ దేవరకొండ పేర్కొన్నారు. "నేను చేయగలిగితే, మీరు ఎందుకు చేయలేరుచెప్పారు. సెప్టెంబర్ 11న ఆనంద్ ఎపిక్, అక్టోబర్‌లో తన సినిమా, నవంబర్‌లో రష్మిక ?" అనే సందేశాన్ని అర్జున్ రెడ్డి సమయంలోనే తాను ఇచ్చానని, ఈరోజు కూడా అదే ఉద్దేశ్యంతో పని చేస్తున్నానని అన్నారు. తన ద్వారా చాలా మంది స్ఫూర్తి పొందుతారని ఆశిస్తున్నానని తెలిపారు. 90s టీమ్ అయిన శివాజీ, వాసుకి, మౌళి, రోషన్ లను కూడా గుర్తుచేసుకుని, వారు అందించిన మంచి జ్ఞాపకాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్ సెప్టెంబర్ 11న భారీ విజయం సాధించాలని ఆశిస్తున్నా అని విజయ్ అన్నారు.

## దుర్గగుడి ట్రస్ట్ బోర్డులో చోటు



మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెలను విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితురాలిగా నామినేట్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై సుస్మిత తాజాగా స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టిన ఆమె సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మెగాస్టార్ చిరంజీవి పెద్ద కుమార్తె, నిర్మాత సుస్మిత కొణిదెలకు విజయవాడ కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం బోర్డులో చోటు కల్పించిన సంగతి తెలిసిందే. ఆమెను ట్రస్ట్ బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితురాలిగా నియమిస్తూ దేవాదాయ శాఖ కార్యదర్శి కన్నబాబు మంగళవారం (సెప్టెంబర్ 08) ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో బెజవాడ దుర్గ గుడి ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలిగా ఏపీ ప్రభుత్వం తనను నియమించడంపై మెగా డాటర్ సుస్మిత స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టిన ఆమె ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 'ఇంద్రకీలాద్రిలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ట్రస్ట్ బోర్డుకు నన్ను 'ప్రత్యేక ఆహ్వానితురాలి'గా నామినేట్ చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నాపై నమ్మకం ఉంచిన గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ దైవిక బాధ్యతను నేను వినమ్రతతో స్వీకరిస్తున్నాను. అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గా అమ్మవారికి సేవ చేయడానికి, ఆలయ కార్యకలాపాలలో నా వంతు కృషి చేయడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. శ్రీ మాత్రే నమః' అని సుస్మిత కొణిదెల ఎక్స్(ట్విట్టర్) లో పేర్కొన్నారు.కాగా సుస్మితకు దుర్గ గుడి ట్రస్టు బోర్డులో కీలక బాధ్యతలు ఇవ్వడంపై ప్రముఖ నిర్మాత నటుడు బండ్ల గణేష్ అభినందనలు తెలిపారు. పవన్ కళ్యాణ్ -- సుస్మిత కలిసి దిగిన ఫొటోను ట్విట్టర్ లో షేర్ చేసిన ఆయన.. 'విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం బోర్డులో ప్రత్యేక ఆహ్వానితురాలిగా నియమితులైన మా మెగా డాటర్ శ్రీమతి సుష్మిత కొణిదెల గారికి హృదయపూర్వక అభినందనలు. అమ్మవారి ఆశీస్సులతో మీరు మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, మీ సేవలతో మరింత మంచి పేరు సంపాదించాలని మనస్ఫూర్తిగా

## విజయ్‌తో సినిమా ఛాన్స్.



కోలీవుడ్ దళపతి విజయ్ సరసన 'మాస్టర్' చిత్రంలో నటించి దక్షిణాది ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక మాళవికా మోహనన్. ఈ సినిమా విడుదలైన సమయంలో ఆమె నటనకు, అందానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవికా, 'మాస్టర్' సినిమా షూటింగ్ సమయంలో సీనియర్ నటి త్రిష గురించి పంచుకున్న ఒక ఆసక్తికరమైన విషయాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. దళపతి విజయ్‌తో పనిచేయడం అనేది ఏ హీరోయిన్‌కైనా ఒక గొప్ప అనుభవమని, ఆయనకు ఉన్న ఫ్యాన్ బేస్ , క్రేజ్ అపారమైనదని మాళవికా పేర్కొన్నారు. 'మాస్టర్' ప్రాజెక్ట్‌లోకి తాను ఎంపికైనప్పుడు చాలా సంతోషపడ్డానని, అలాగే అంత పెద్ద స్టార్ సరసన నటించేటప్పుడు కొంత ఒత్తిడి కూడా అనిపించిందని ఆమె తెలిపారు.విజయ్‌తో సినిమా చేస్తున్నానని తెలిసిన వెంటనే నటి త్రిష తనకు స్వయంగా మెసేజ్ చేశారని మాళవికా గుర్తుచేసుకున్నారు. తమిళంలో విజయ్-త్రిష జోడీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'గిల్లి', 'తిరుపాచి', 'కురువి' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు సాధించాయి. అలాంటి క్రేజీ కాంబినేషన్ అయిన త్రిష, మాళవికాకు మెసేజ్ చేస్తూ... "విజయ్‌తో పనిచేయడం నీకు ఒక వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. సెట్స్‌లో ఆయన ఇచ్చే రెస్పెక్ట్, ప్రొఫెషనలిజం నిన్ను ఆకట్టుకుంటాయి. ఎంజాయ్ ది షూటింగ్" అని శుభాకాంక్షలు తెలిపారట.సహచరుడైన ఒక పెద్ద హీరోతో పనిచేస్తున్నప్పుడు తోటి హీరోయిన్ అంత సానుకూలంగా స్పందించి మెసేజ్ చేయడం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని

## సినిమా షూటింగ్ ఏమోగానీ చావు అంచుల వరకు వెళ్ళొచ్చా



తెలుగు సినీ పరిశ్రమలో తనదైన నటనతో దూసుకుపోతున్న యంగ్ హీరో సుహాస్, ఇప్పుడు మండాడి చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో, తన సినిమా అనుభవాలను, ముఖ్యంగా సముద్రంలో షూటింగ్ అలాగే అక్కడ ఎదురుకున్న సవాళ్లను పంచుకున్నారు. మండాడి టైటిల్ వెనుక ఉన్న కథను సుహాస్ వివరించారు. రామేశ్వరం సమీపంలోని తొండి అనే గ్రామంలో జరిగే బోట్ రేసుల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ బోట్ రేసుల్లో జట్టును నడిపించే కెప్టెన్‌ను స్థానికంగా మండాడి అని పిలుస్తారని తెలిపారు సుహాస్. ఇది ఆ ప్రాంతానికే ప్రత్యేకమైన పదం అని, చెన్నైలో కూడా చాలా మందికి దీని గురించి తెలియదని ఆయన అన్నారు. కథ ప్రధానంగా రెండు టీమ్స్ మధ్య జరిగే బోట్ రేసుల చుట్టూ తిరుగుతుందని, ఈ రేసులు చాలా ఆసక్తికరంగా ఉంటాయని చెప్పారు. ఒడ్డున జరిగే కథ కూడా అంతే బాగుంటుందని, సత్యరాజ్, మహిమా నంబియార్, రవీంద్ర విజయ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించారని, ప్రతి పాత్రకు బలమైన బ్యాక్ స్టోరీ ఉంటుందని సుహాస్ పేర్కొన్నారు.మండాడి చిత్రంలో సుహాస్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. హిట్ సిరీస్‌లో నెగటివ్ టచ్ ఉన్న పాత్రను పోషించినప్పటికీ, మండాడిలో మొదటి నుంచి చివరి వరకు పూర్తి స్థాయి క్రూరమైన షేడ్స్‌తో కూడిన పాత్ర అని అన్నారు. అన్ని రకాల పాత్రలు చేయాలనే కోరికతోనే ఈ విలన్ పాత్రను అంగీకరించానని, హీరోగా మాత్రమే ఉండిపోవాలనే ఆకాంక్ష లేదని సుహాస్ స్పష్టం చేశారు. ఫ్యామిలీ డ్రామా సినిమాలో సైకో పాత్ర చూసే ఈ అవకాశం వచ్చిందని, ఈ విలన్ పాత్రను చాలా రోజుల తర్వాత చేయడం వల్ల ఎక్కువగా ఎంజాయ్ చేశానని తెలిపారు.ఈ సినిమా షూటింగ్ కోసం సుమారు 130 రోజులు పని చేశానని. ఇందులో 45 రోజులు క్లైమాక్స్ కోసమే, 17 రోజులు ఇంటర్వెల్ సన్నివేశాల కోసం కేటాయించారు. ఈ సినిమాలో అత్యంత సవాలుతో కూడుకున్నది సముద్రంలో చేసిన షూటింగ్. సుహాస్ స్వయంగా 74 రోజులు సముద్రంలోనే గడిపారట. ప్రతి రోజు ఉదయం సముద్రంలోకి వెళ్లి, సాయంత్రం తిరిగి వచ్చేవారట. తినడం, ఇతర పనులు అక్కడే జరిగేవని తెలిపారు సుహాస్. 10-15 కిలోమీటర్ల దూరం సముద్రం మధ్యలోకి వెళ్లి చిత్రీకరణ జరిపేవారమని, ఆ ప్రాంతంలో సముద్రం "నెక్స్ట్ లెవెల్ రఫ్ సీ" అని వివరించారు. అలలు తీవ్రంగా ఉండటంతో భయమేసిందని, చాలాసార్లు చావు


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.